



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం, ఫిబ్రవరి 3, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 10 | వెల 4/-




## పూనమ్ పాండే కన్నుమూత

### 32 ఏళ్లకే గర్భాశయ కేన్సర్‌తో మృతి

### ఇన్‌స్టా వేదికగా ఆమె మేనేజర్ వెల్లడి

ముంబై: ప్రముఖ నటి, మోడల్ పూనమ్ పాండే అకాల మరణం చెందారు. కొంతకాలంగా గర్భాశయ కేన్సర్‌తో బాధపడుతున్న 32 ఏళ్ల పూనమ్ గురువారం రాత్రి కన్నుమూశారు. ఈ విషయాన్ని ఆమె మేనేజర్ శుక్రవారం ఉదయం ధ్రువీకరించారు.

2లో

## మా ప్రభుత్వాన్ని పడగొడతామంటే పండబెట్టి తొక్కుతాం: రేవంత్

మా ప్రభుత్వాన్ని పడగొడతామంటే మూతిపండ్లు రాలుతాయని వార్నింగ్



- కేసీఆర్ ఆదివాసీల గురించి ఆలోచించారా? అని ప్రశ్న
- ఎంతసేపూ నీ బిడ్డలు... నీ ఫామ్ హౌస్... తప్ప కేసీఆర్‌కు ప్రజలు పట్టలేదని విమర్శ
- నిత్యానందస్వామిలా వెళ్లి రాజునని ప్రకటించుకోవాలని ఎద్దేవా

"బీఆర్ఎస్ నాయకులు మా ప్రభుత్వాన్ని పడగొడతామంటున్నారు... ఎవడ్రా పడగొట్టేది... పడగొడతామంటే మూతిపండ్లు రాలుతాయ్... పండబెట్టి తొక్కుతాం" అంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులను శుక్రవారం హెచ్చరించారు. "నిన్న, మొన్న వాళ్ల నేతలు (బీఆర్ఎస్) మాట్లాడుతున్నారు... మూడు నెలల్లో.. ఆరు నెలల్లో ఈ ప్రభుత్వాన్ని పడగొట్టి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చేస్తామని చెబుతున్నారు... నీ అయ్య ఎవడ్రా పడగొట్టేటోడు.. పడగొడతార్రా... ఎవడు కొట్టేది? నేను అడుగుతున్నాను.. వేలాది మంది మా యువకులు ఇక్కడ ఉన్నారు.. పడగొడితే మీరు చూస్తూ ఉరుకుంటారా... వారిని ఊళ్లలోకి రానిస్తారా? ఈ ప్రభుత్వాన్ని పడగొట్టాలనే ఆలోచన చేస్తే మీ ఊళ్లలో వేపచెట్టుకు కోదండం వేసి కొట్టండి... లాగులో తొండలు విడవండి... ఇది ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం... ప్రజలు ఆశీర్వదించిన ప్రభుత్వం.. ప్రజల కోసం పని చేస్తోన్న ప్రభుత్వం... ఇది ప్రజా ప్రభుత్వం.. వాడు అనుకుంటున్నాడు... లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం కూలినట్లు ఈ ప్రభుత్వం కూలుతుందని... నీ అయ్య, నీవు దోపిడీకి పాల్పడ్డావు కాబట్టి గాలి వస్తే కాళేశ్వరం కొట్టుకుపోయింది. కానీ ఈ ప్రభుత్వం గాలి కాదు కదా... నీ ఖాన్‌దాన్ మొత్తం వచ్చినా బోర్లబొక్కల పండబెట్టి తొక్కుతాం... ఎవడన్నా ఈ ప్రభుత్వం పడుతుందని... మూడు నెలలకో... ఆరు నెలలకో కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతాడని అంటే మూతిపండ్లు రాలుతాయ్" అంటూ తీవ్ర స్వరంతో హెచ్చరించారు.

### కేసీఆర్ ఆదివాసీల గురించి ఆలోచించారా?

ఇంద్రవెల్లిలో కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పౌరుషం గురించి చెప్పాలంటే కొమురంభీం పేరును ప్రస్తావించాల్సిందే అన్నారు. ఆదిలాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యతను మేం తీసుకుంటామని నాడే చెప్పామని... ఇప్పుడు ఆ దిశగా ముందుకు సాగుతున్నామన్నారు. ఆదిలాబాద్‌ను దత్తత తీసుకుంటామన్నారు. సమైక్య పాలనలో జరిగిన ఇంద్రవెల్లి ఘటనపై తాను క్షమాపణలు చెప్పానని గుర్తు చేశారు. నాడు అమరులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు ఇవ్వడంతో పాటు ఇళ్లు కట్టుకోవడానికి రూ. 5 లక్షలు అందిస్తున్నట్లు చెప్పారు.

### ఎంతసేపూ నీ బిడ్డలేనా?

ఎంతసేపూ నీ బిడ్డలు... నీ ఫామ్ హౌస్... ఆలోచన తప్ప తెలంగాణ సమాజం గురించి ఆలోచించలేదన్నారు. స్టాఫ్ నర్స్ ఉద్యోగాలు కూడా మేమే ఇచ్చామన్నారు. నిజామాబాద్ లోక్ సభ ఎన్నికల్లో కవితను ఓడిస్తే వెంటనే ఎమ్మెల్సీ ఇచ్చావు... అల్లుడికి, కొడుకుకు మంత్రి పదవులు ఇచ్చావు... కానీ యువతకు ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. బిల్లా రంగాలు తమకు ఎన్ని శాపనార్థాలు పెట్టినా... 15 రోజుల్లో 15వేల కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేసే బాధ్యతను మా మంత్రివర్గం తీసుకుంటుందని హామీ ఇచ్చారు.

## నెలలోనే ఆరుగురు

- గడిచిన వారం రోజుల్లో ముగ్గురు
- అమెరికాలో భారతీయ విద్యార్థుల మరణాలు
- 2018నుంచి విదేశాల్లో 403మంది మృతి
- కెనడాలో 91, అగ్రరాజ్యంలో 36 మంది..
- లోక్‌సభలో ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం
- భారత విద్యార్థుల భద్రతకే తొలి ప్రాధాన్యం
- విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ వెల్లడి



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: అమెరికాలో గడిచిన వారం రోజుల్లో ముగ్గురు భారతీయ విద్యార్థులు దుర్మరణం పాలయ్యారు. జనవరి ప్రారంభం నుంచి చూస్తే ఆరుగురు చనిపోయారు.

2లో



## కాంగ్రెస్ గెలవలేదు.. బీఆర్ఎస్ పార్టీనే ఓడిపోయింది: కిషన్‌రెడ్డి

- కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదు కిషన్ రెడ్డి
- యువతను మోసం చేస్తోందని మండిపాటు
- హామీలను వ్యూహాత్మకంగా దాటవేసే ప్రయత్నం చేస్తోందని విమర్శ

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవలేదని... బీఆర్ఎస్ పార్టీనే ఓడిపోయిందని కేంద్ర మంత్రి రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. కేసీఆర్ పై కోపంతోనే ప్రజలు కాంగ్రెస్ ను ఎన్నుకున్నారని వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారం సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అవినీతి గురించి రేవంత్ మాట్లాడారని... కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వీరిపై చర్యలు తీసుకుంటామని చెప్పారని... కానీ ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినంత మాత్రాన పాలనలో తేడా ఉంటుందని తాను అనుకోవడం లేదని అన్నారు. యువతను కాంగ్రెస్ మోసం చేస్తోందని విమర్శించారు. ఎన్నికల హామీలను వ్యూహాత్మకంగా దాటవేసే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ తన నిజ స్వరూపాన్ని బయట పెట్టుకుంటోందని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో బీఆర్ఎస్ ఉన్నా, కాంగ్రెస్ ఉన్నా ఉపయోగం లేదని చెప్పారు. కాంగ్రెస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని... లోక్ సభ ఎన్నికల్లో ప్రజలు బీజేపీకే ఓటు వేస్తారని ధీమా వ్యక్తం చేశారు.

## తమిళగ వెట్రి కళగం

### హీరో విజయ్ కొత్త పార్టీ.. రాజకీయాల్లోకి రాక

### పార్లమెంటు ఎన్నికలకు దూరం.. అసెంబ్లీ లక్ష్యం

### 2026లో అధికారం తమదేనని ధీమా



చెన్నై: తమిళనాట సినీరంగ నేపథ్యమున్న మరో రాజకీయ పార్టీకి బీజం పడింది. ఎంతోకాలంగా అదిగో ఇదిగో అంటూ ఊరిస్తున్న ప్రముఖ యువ హీరో విజయ్.. రాజకీయ పార్టీ ప్రారంభిస్తున్నట్టు ప్రకటించారు. తమిళగ వెట్రి కళగం(తమిళనాడు విజయం పార్టీ) పేరుతో పార్టీ ప్రారంభిస్తున్నానని తెలిపారు.

## రేవంత్‌పై కేటీఆర్ ఫైర్

### ఎంతో మందిని చూశాం.. నువ్వెంత?

- మేడ్చల్ బీఆర్ఎస్ విజయోత్సవ సభలో మాట్లాడుతున్న కేటీఆర్
- కృష్ణా జలాలపై హక్కులను రేవంత్ ఢిల్లీకి తాకట్టు పెట్టారు
- జోడో యాత్ర తర్వాత రాహుల్ గాంధీ ఒక్కరే మిగులుతారు
- ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని లేఖ



2లో



## రెండు గ్యారంటీలపై రేపు నిర్ణయం!

### రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌పై చర్చించే అవకాశం

### అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలపైనా చర్చ.. 8 నుంచి ప్రారంభం!

### 9న బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం

హైదరాబాద్: రాష్ట్ర మంత్రివర్గ సమావేశం సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం సచివాలయంలో జరగనుంది. కేబినెట్ భేటీలో ప్రధానంగా రెండు గ్యారంటీల అమలుకు సంబంధించి చర్చించనున్నట్లు సమాచారం.

# ఎంపీడీ కనుసన్నల్లో కంప్యూటర్ ఆపరేటర్ల అవినీతి

**ఆఫీసులోకి వెళ్లాలంటే హడలెత్తుతున్న ప్రజలు**

**సమస్యల పరిష్కారానికని వెళితే,**
**చేతులు తడపనిదే పని కావడం లేదని ఆవేదన**

**అడిగే వారు లేకనే అధికారుల అడ్డగోలు అవినీతినా ?**



వార్త మిర్రర్, సంస్థాన్ నారాయణపురం : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని ఎంపీడీవో కార్యాలయంలోని కంప్యూటర్ ఆపరేటర్లు ఎంపీ ఓ కనుషన్లోనే అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి . ఏమైనా సమస్యలపై మండల ప్రజలు కార్యాలయనికి వెళితే వారి సమస్యలను పరిష్కరించాల్సింది పోయి, అడ్డంగా చేతులు చాచి అవినీతికి పాల్పడుతున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎందుకు డబ్బులు ఇవ్వాలని ప్రశ్నిస్తే వారి పట్ల దురుసు గా ప్రవర్తిస్తున్నారని అంటు న్నారు. ఎంపీడీవో కార్యాలయానికి ఏ సమస్య పై వచ్చారని ప్రశ్నించాల్సిన వారు .. ప్రజలు చెల్లించే పన్నులతో జీతాలు తీసుకుంటున్నామన్న విషయాన్ని విస్మరించి, వారి సమస్యను పరిష్కరించడం అంటే వారికి ఏదో మెహర్బానీ చేస్తున్నట్లుగా వ్యవహరించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని అన్నారు. ఏ చిన్న పని మీద ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లిన 100 రూపాల నుండి 1000 రూపాలు డిమాండ్ చేయడం సర్వసాధారణంగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బర్త్, డెత్ సర్టిఫికెట్, ఇంటి నిర్మాణ పరిమిషన్, ముటేషన్ లు అప్రూవ్ కొరకు ఎంపీడీవో ఆఫీస్ లోని కంప్యూటర్ ఆరేటర్లు వద్దకు వెళ్ళమని గ్రామ పంచాయతీ కార్యదర్శులు చెప్పగా, వారి వద్దకు వెళితే డబ్బులు ఇస్తే వెంటనే అప్రూవ్ ఇవ్వడం లేదంటే ఏదో కుంటి సాకులు చెప్పి కార్యాలయం చుట్టూ తిప్పుతున్నరని ప్రజలు పేర్కొంటున్నారు. వెంటనే బర్త్ మరియు డెత్ సర్టిఫికెట్స్ రావాలంటే ఎంపీడీవో ఆఫీస్ ల ముందు ఉన్న మీసేవ సెంటర్ వారిని సోపతి చేసుకొని కమిషన్లు దొబ్బుతున్నారని అన్నారు . మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారానికి సహకరించేది పోయి ప్రభుత్వ అధికారులు అవినీతికి పాల్పడడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు... ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్న అవినీతి తతంగంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కంప్యూటర్ ఆపరేటర్ల అవినీతిలో ఎంపీ ఓ పాత్ర పై శాఖపరమైన విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు.

# ప్రధాన రహదారిపైనే అక్రమ నిర్మాణాలు

**అయినా పట్టించుకోని బడంగ్ పేట కార్పొరేషన్ అధికారులు**

**అనుమతి లేకుండానే సెల్లార్లు తవ్వి బహుళ అంతస్తు భవనాల నిర్మాణం**

**అక్రమ నిర్మాణాలకు అండగా కార్పొరేటర్లు**

**అన్ని తామై వ్యవహరిస్తూ అధికారులను కట్టడి చేస్తున్న వైనం**

**( వార్త మిర్రర్ ప్రత్యేక ప్రతినిధి )**







బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రధాన రహదారుల వెంటనే యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్న అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.. బాలాపూర్ చౌరస్తా నుంచి బడంగ్ పేటకు వెళ్లే దారిలో రోడ్డుకు ఇరువైపులా నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్లను తవ్వి అక్రమ నిర్మాణాలను చేపడుతున్నారు. అయినా టౌన్ ప్లానింగ్ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. మున్సిపల్ కార్పొరేషన్ ఆదాయానికి గండి కొడుతూ, అక్రమ నిర్మాణాలను చేపడుతున్న వారికి స్థానిక కార్పొరేటర్లు అండగా నిలుస్తున్నట్లు తెలుస్తోంది. అక్రమ నిర్మాణాల వెనుక అన్నీ తామై వ్యవహరిస్తూ అధికారులు తమ పని తాము చేయకుండా కట్టడి చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమభవన నిర్మాణాల దారుల వద్ద నుంచి మామూళ్లు మాట్లాడుకుని కొంతమంది కార్పొరేటర్లు అటు మునిసిపల్ అధికారులను, ఇటు కొన్ని పత్రికలకు చెందిన విలేకరులను మేనేజ్ చేస్తూ, తమ పబ్బాన్ని గడుపుకుంటున్నారని స్థానికులు అంటున్నారు. ఇంత బాహాటంగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్న మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు ఇచ్చి, కూల్చివేతలు చేపట్టకపోవడం పరిశీలిస్తే... వారికి కూడా అందాల్సిన మామూళ్లు అందినట్లే కనిపిస్తుందని అంటున్నారు.



## వేసవిలో మిర్యాలగూడలో సాగు, మిషన్ భగీరథ సమస్యలపై సీఎంను కలిసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 2:-( వార్త మిర్రర్) రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కలిసి మిర్యాలగూడ నియోజకవర్గంలో వేసవిలో తాగు, సాగు నీటి సమస్యతో పాటు, సాగర్ ఎడమ ఆయకట్టులో వరి నాట్లు వేసుకున్న రైతాంగానికి ఆరు తడి పంటలకు నీటిని విడిది విడుదల చేయాలని ముఖ్యమంత్రిని కలిసి సమస్యలపై వివరించడంతో పలు అభివృద్ధి కార్యక్రమాలను వివరించినట్టు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి జారీ చేసిన సోషల్ మీడియాలో పేర్కొన్నారు. వేసంగిలో వరి సాగు చేసిన రైతుల కోసం సాగర్ ఎడమ కాలువ ద్వారా నీటిని విడుదల చేసి చెరువులు, కుంటలు నింపుకునెందుకు నీటిని విడుదల చేయాలని సిఎంకు వినతి పత్రం అందజేశారు.



## బిజెపి వార్డు మెంబర్ వెంకన్నని సన్మానించిన బిజెపి పార్టీ గ్రామ శాఖ నాయకులు

ఆత్మకూర్ (ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 2 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో గ్రామ వార్డ్ మెంబర్ గా సేవలు అందించి పదవి విరమణ పొందిన భారతీయ జనతా పార్టీ వార్డ్ మెంబర్ లోడి వెంకన్నని ఘనంగా సన్మానిచడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పార్టీల కతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేశాము పదవి లేకపోయిన ప్రజలకు సేవా చేస్తా అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పొడుగు వెంకటేశం,బూత్ అధ్యక్షులు ఎదుళ్ళ మల్లారెడ్డి,లోడి బద్రి, కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు నర్సింహా రెడ్డి, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు మణికంత్, బిజెపి సీనియర్ నాయకులు ఆనంద్, చంద్రయ్య, శోభన్ బాబు నర్సయ్య, వెంకన్న,కృష్ణమూర్తి, మల్లయ్య,కుమార్,రాజశేఖర్,సాయిబాబు,గణేష్ శ్రీను నవీన్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎంపీపీ జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 02 : చౌటుప్పల్ మండల పరిషత్ అధ్యక్షులు తాడూరు వెంక రెడ్డి జన్మదిన వేడుకలు మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా కేక్ కట్ చేసి నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధికారులు ఎంపీపీ సన్మానించారు.ఎంపీపీ తాడూరి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడడం శుభ పరిణామం అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో సకల జనులకు సంపన్న వర్గాలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహగౌడ్, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ చిన్న గోని అంజయ్య గౌడ్, ఎంపీటీసీ మందుల శ్రీశైలం, దోస పాట్టి జంగయ్య గౌడ్, కౌన్సిలర్ కోయడ సైదులు గౌడ్, వెలుగా రాజశేఖర్ రెడ్డి, పాశం శీను,దొనకొండ కిష్టయ్య, కోసనం భాస్కర్ రెడ్డి, కొసనం రాకేష్ రెడ్డి, కంది భూపాల్ రెడ్డి, మేకల దేవేందర్ రెడ్డి, ఊదరి నరసింహ, జువ్వి నరసింహ, పర్థం శేఖర్, సప్పిడి సంజీవరెడ్డి, గంగాపురం నాగేష్, నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రముఖ వ్యాపారవేత్త బిర్లా కంటి సుధీర్ కుమార్ జన్మదిన వేడుకలు

సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్ : ప్రముఖ వ్యాపారవేత్త బిర్లా కంటి సుధీర్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదిన వేడుకల సందర్భంగా కంట మహేశ్వర స్వామి స్వామి దేవాలయం అధ్యక్షులు రాపర్తి కరుణాకర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కట్కూరి కిరణ్, వెంకటేష్, మున్న, భాస్కర్ ,సామ్రాట్, చందు తదితరులు పాల్గొన్నారు.



## అదుపు తప్పి కల్వర్టుని డీ కొని యువకుడు మృతి





వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 2 : సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలానికి చెందిన బండి పెల్లీ శ్రీనివాస్ వయస్సు 25 సంవత్సరాలు గుండారంలో పని నిమిత్తం తన స్వగ్రామమైన బెజ్జంకి వస్తుండగా మార్గ మద్యలో బెజ్జంకి లక్ష్మీ నర్ససింహ స్వామి దేవాలయం ఆవరణలో బైక్ రాత్రి అదుపు తప్పి కల్వర్టు ను ఢీకొని తలకు బలమైన గాయం కావడంతో స్పాట్ లొనే మృతి చెందాడు.మృతుడికి భార్య రజిత, కూతురు వేదాక్షి ఉన్నారని,మృతుడి తండ్రి పరుశారం పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశామని ఎస్సై నరేందర్ రెడ్డి తెలిపారు.

## దేవతలు ఉన్నారా? లేరా? ( తిరుమల శంకర్)



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 2 : ఈ విషయం అనేక చర్చలు జరిగాయి. జరుగుతున్నాయి. జరుగుతూనే ఉంటాయి. మనం చిన్నప్పటి నుండి దేవుడ్ని ఎలా తెలుసుకోవాలి ఎలా కలుసుకోవాలని కాకుండా దేవుడ్ని నమ్ముకుంటే కష్టాలు పోతాయి. రక్షిస్తాడు అని మాత్రమే నేర్పారు. కానీ దైవాన్ని తెలుసుకున్నవారు, సాక్షాత్కారం పొందిన వారు అనేకమంది ఉన్నారు. శంకరాచార్యుల వారు కూడా తనకి బిక్షగా ఉసిరి కాయ ఇచ్చిన ఒకామెకి లక్ష్మీదేవితో మాట్లాడి మరి 45 నిమిషాల సేపు బంగారు ఉసిరకాయల వర్షం కురిపించారు. ఇప్పటికీ కేరళలో ఆ ఇల్లు ఉంది. శివాజీకి అమ్మవారు కత్తిని బహుమానంగా ఇచ్చారు. ఋషులు అయితే శరీరంతో స్వర్గలోకం, కైలాసం, వైకుంఠం, బ్రహ్మలోకం కూడా వెళ్లారని శాస్త్రాలు చెబుతున్నాయి. వీటిని కొందరు నమ్మరు. నమ్మేవారు గుడ్డిగా నమ్మేస్తారు. కానీ ఇక్కడ మనం సూక్ష్మంగా గమనించాల్సిన అంశం ఒకటుంది. నిరూపించలేని సత్యం ఇది. పంచభూతాల నుండి భూమి తయారైంది. భూమి నుండి నీరు, నీటికి కదిలే గుణం లేదు. దాని తరువాత మొక్కలు, కదలిక ఉంది పైకి మాత్రమే ఎదగగలవు. భూమిలో నుండి శక్తిని గ్రహిస్తుంది. దాని తరువాత పక్షులు, క్రిములు, జంతువులు కావలసిన ఆహారం కోసం కదిలి వెళ్ళి సంపాదించుకుంటాయి. తరువాతి స్టెప్ మనిషి. భూమి నుండి వచ్చిన ద్రవ్యాల తోటి చంద్రమండలం మీదకి వెళ్ళాడు. విశ్వాన్ని శోదిస్తున్నాడు. తనకి కావలసిన ఆహారాన్ని తానే స్వయంగా పండించుకొని తింటున్నాడు. అనేక విలాస వస్తువులు తయారు చేశాడు. మనిషి తరువాత తయారు కావలసిన శక్తి రూపం తేజోమయ రూపం. అంటే మనిషిని మించిన శక్తి అయి ఉండాలి. వాళ్ళే దేవతలు. యక్షులు, గంధర్వులు, కిన్నేరలు, కింపురుషులు వంటి అనేక రకాల దేవతలు లేరు అనడానికి లేదు. మనం చూడగలిగేది బాహ్య రూపం మాత్రమే. తేజోమయ రూపాలని చూడటం సాధ్యం కాదు. తేజోమయమే కాదు మనకంటే క్రింద ఉన్న సూక్ష్మజీవుల రూపాలను కూడా మన కన్ను చూడలేదు. అలాగని లేవు అనడానికి లేదు కదా.. లక్షరెట్ల సూక్ష్మ దృష్టితో చూసే సూక్ష్మ దర్శిని తో చూస్తే కనిపిస్తున్నాయి కదా. దేవతల తరువాత విష్ణువు, శివుడు, బ్రహ్మ రూపాలలో శక్తి కొలువై ఉంది. దీని తరువాత మిగిలింది మళ్ళీ శక్తి... శక్తి నుండి మొదలై మళ్ళీ శక్తిగా మారడమే జీవశక్తి యొక్క అర్థం పరమార్థం. ఇది నిరూపణ లేని సత్యం. కానీ సత్యమే. 84లక్షల రకాల జీవ దశలు మారి మనిషిగా జన్మించాము. మనిషి తరువాత మనిషి దేవతగా మారాలి. ఇదే మనిషి యొక్క లక్ష్యం. వీటిని వదిలేసి బాహ్య ప్రపంచం లో సుఖాల కోసం పరుగులు పెడితే, పరుగులు పెట్టే క్రమంలో చేసే అనేక తప్పుల కారణంగా మళ్ళీ వెనక్కి అనగా పురుగులు జంతువుల స్థాయికి పడిపోతాం. కాబట్టి వీలైనంత మంచిగా జీవించండి. మంచిని మాత్రమే చేయండి. మంచి మాత్రమే మాట్లాడండి.



## గ్రామీణ నిరుపేదలకు ఆసరాగా ఉపాధి హామీ పథకం

**బెజ్జంకి మండల కేంద్రంలో ఉపాధి హామీ ఆవిర్భావ వేడుకలు**

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 2 : సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం యొక్క ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎంపిడివో దమ్మని రాము ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి అతిధులుగా మండల ఎమ్మార్వో శ్యామ్ హాజరయ్యారు. అనంతరం ఎంపిడిఓ ధమ్మని రాము మాట్లాడుతూ గ్రామీణ నిరుపేదలకు ఆసరాగా ఉపాధి హామీ పథకం ఉపయోగపడుతుంది.దీనిని18 సంవత్సరాల పైబడిన అర్హులైన ప్రతీ ఒక్కరూ ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏపీఓ రాజబాబు,పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు మండల అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి తెలంగాణ మరో తిరుపతిగా ప్రచారం చేసిన గత ప్రభుత్వం



## కోదండరాం పై జరుగుతున్న కుట్రలను ఖండించండి

## ఉమ్మడి నల్గొండ జిల్లా ఉద్యమకారుల ఫోరం

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 2 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో శుక్రవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో తెలంగాణ సారథి ప్రొఫెసర్ కోదండరాం పై జరుగుతున్న కుట్రలను ఖండించాలని శుక్రవారం రోజున ఉద్యమకారుల ఫోరంఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు. సంగిశెట్టి క్రిస్టఫర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అన్ని రాజకీయ పార్టీలను ఏకం చేసి సబండ వర్గాలను ఒకే తాటిపై తీసుకువచ్చి జేఏసీ అధ్యక్షుడుగా కొనసాగిన కోదండరాంకు కాంగ్రెస్ ప్రభుత్వం సముచిత స్థానం కల్పించి ఎమ్మెల్సీ గా ఇవ్వడం సంతోషించదగ్గ విషయమని కానీ కుట్ర చేసి ప్రమాణ స్వీకారం చేయకుండా అడ్డుకోవడం దుర్మార్గమని ఆయన అన్నారు ప్రజాస్వామిక వాదులు మేధావులు ప్రజాసంఘాల నాయకులు కుల సంఘాల నాయకులు ఇలాంటి వాటిని ఖండించాలని ఉద్యమకారుల ఫోరం తీవ్రంగా ఖండిస్తున్నదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బోడిగే సుదర్శన్ మహిళా మండల అధ్యక్షురాలు గంధ మల్ల మల్లమ్మ,ప్రధాన కార్యదర్శి ఐటిపాముల పుష్ప,మల్లం వెంకటేశం మంటి రమేష్ మంటి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



## ఏ జే ఆర్ ఫౌండేషన్ సహకారంతో వృద్ధిరాలికి చేయూత

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 2యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని టేకులసోమారం గ్రామానికి చెందిన,వర్రే బుచ్చమ్మ చాలా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని ఏ జే ఆర్ కి సమాచారం తెలిసిన వెంటనే,ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో 25 కిలోలబియ్యం బ్యాగ్,వంట సామాగ్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో, పడమటి నవీన్ రెడ్డి, నవీన్,చేగురి బాల గణేష్,బొల్లెపల్లి వినయ్ గ్రామ ప్రజలు ఏ జే ఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## పదేళ్లలో ఉహాకందని అభివృద్ధి సాధించాం

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శ్రావణి

## జగిత్యాలలో గావ్ చలో బస్తీ చలో కార్యక్రమం

వార్తా మిర్రర్: జగిత్యాలజిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 2:బీజేపీ నేతృత్వంలోని ప్రధాని మోడీ నాయకత్వంలో గత పదేళ్లలో దేశం ఉహాకందని అభివృద్ధి సాధించిందని జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పర్సన్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి అన్నారు "గావ్ చలో బస్తీ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జగిత్యాల పట్టణ ప్రవాసి ఈ కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా జగిత్యాల నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ బోగ శ్రావణి పాల్గొన్నారు ఈ సందర్భంగా బోగ శ్రావణి మాట్లాడుతూ గావ్ చలో బస్తీ చలో" అభ్యన్ కార్యక్రమంలో భాగంగా ఈ ప్రవాసి కార్యకర్తలు ప్రతి వార్డ్ లో ప్రతి వీధికి వెళ్లాల్సి ఉంటుందన్నారు. వార్డ్ స్థితిగతులను పరిశీలించి అ వార్డ్ లో బూత్ కమిటీలను అధ్యయనం చేసి అక్కడ ఉన్నటువంటి వివిధ సంఘాల నేతలను కవులు కళాకారులు క్రీడాకారులను కలిసి కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరించి ఆ వార్డ్ లోని సమస్యల గురించి చర్చలు జరపాలని కార్యకర్తలకుశ్రావణి సూచించారు బీజేపీ ప్రభుత్వ0 చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోవు లోక్ సభ ఎన్నికల్లో ప్రజల మద్దతు కూడగొట్టి యావత్ దేశ ప్రజలను విశ్వాసాన్ని చురగొనాలని శ్రావణి పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు సిరికొండ రాజన్న,రంగు గోపాల్ కన్వీనర్ గాదాసు రాజేందర్ కో కన్వీనర్ బడే శంకరన్న పవన్ సింగ్ బైరి రాజేందర్ మామిడాల రాజగోపాల్ మర్రిపల్లి సాగర్ మమత లక్ష్మి పుష్ప మధురిమ బూత్ అధ్యక్షులు బిజెపి నాయకులు కార్యకర్తలు పట్టణ పదాధికారులు తదితరులు పాల్గొన్నారు




## ఎస్సైని మర్యాదపూర్వకంగా కలసి

## శుభాకాంక్షలు తెలిపినఉద్యమకారుల ఫోరం

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 2యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల నూతన ఎస్సైగా వచ్చిన డి.మహేందర్ల లాల్ ను శుక్రవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహిళా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ మండల ప్రధాన కార్యదర్శి బొడిగె సుదర్శన్ మండల మహిళా అధ్యక్షురాలు గంధ మల్ల మల్లమ్మ. కార్యదర్శి ఐటిపాముల పుష్ప,మహిళా కమిటీ గౌరవసలహాదారు,శీలం ఇందిర మల్లం వెంకటేశం మంటి రమేష్ మంటి లింగస్వామి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి ఆలయ పనులపై ఉసెత్తని నూతన కాంగ్రెస్ ప్రభుత్వం

## యాదాద్రి దివ్య క్షేత్రాన్ని నమ్మి

## భూమిపై పెట్టుబడులు పెట్టిన ప్రజల నోట్లో మట్టేనా

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ తెలంగాణ రాష్ట్రానికి యాదాద్రి దివ్య క్షేత్రం మరో తెలంగాణ తిరుపతిగా గత ప్రభుత్వం ప్రకటనలు చేస్తూ.! యాదాద్రి పరిసరాల్లోని , 9 గుట్టలను నవగిరులుగా, అభివృద్ధి చేస్తామని.! హైదరాబాద్ నుంచి నగర ప్రజలు "అరగంటలో యాదాద్రి టెంపుల్ "కు చేరుకునే విధంగా (ఎం.ఎం.టి.ఎస్.) రైలు మార్గాన్ని ఏర్పాటు చేస్తున్నామని ,రాయగిరి, రైల్వే స్టేషన్ ని "యాదాద్రి రైల్వే స్టేషన్" గా పేరు మార్చి, కొలనుపాక, బస్వాపురం రిజర్వాయర్, గంధ మల్ల, భువనగిరి ఖిల్లా, లను కలుపుకొని అద్భుతమైన అభివృద్ధిని చేపడతామని.!( వై.టి.డి.ఏ) యాదాద్రి టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ తో మాస్టర్ ప్లాన్ ఏర్పాటుచేసి, ఆలయం చుట్టూ ఏడు కిలోమీటర్ల పరిధిలో 150 ఫీట్ల రింగ్ రోడ్డుని, నిర్మిస్తామని అద్భుతాలు చూపెట్టిన గత ప్రభుత్వాన్ని నమ్మి లక్షలాది మంది ప్రజలు ఆర్థికంగా బలపడాలని, తమ పిల్లల భవిష్యత్తుకు ఉపయోగపడుతుందని, పిల్లల పెండ్లిలకు ఉపయోగపడతాయని, భూమిపై పెట్టుబడి పెట్టిన ప్రజలు అయోమయంలో ఉన్నారు.! గత ప్రభుత్వ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటనలతో, పెట్టుబడికి పదింతల రెట్టింపు అవుతుందని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మరెన్నో రాష్ట్రాలు, నుంచి దేశం నలుమూలల ప్రజలు లక్షలాదిమంది యాదాద్రి దివ్య క్షేత్రం పరిసరాల్లో భూమిపై పెట్టుబడులు పెట్టినారు. !గత ప్రభుత్వ రాష్ట్ర ముఖ్యమంత్రి యాదాద్రి ఆలయాన్ని అద్భుతంగా నిర్మించింది.!వాస్తవమైనప్పటికిని. ఆలయ పరిసరాల్లో ఎక్కడ అభివృద్ధి జరగలేదనేది నిజం.! యాదాద్రి దివ్య క్షేత్రానికి వెళ్లే రాయగిరి నుంచి యాదాద్రి కి వెళ్లే రోడ్డు తప్ప"పాత లక్ష్మీనరసింహస్వామి రోడ్డు కూడా వేయకపోవడం, యాదగిరిగుట్ట బస్టాండ్ నిర్మించకపోవడం.



ఆలయం చుట్టూ అభివృద్ధి చేయకపోవడం! అనేక రోడ్ల పనులు చేపట్టకపోవడం.! రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం కూలిపోవడం! యాదాద్రి భూమిపై ఇన్వెస్ట్ చేసిన ప్రజల్లో భయాందోళన మొదలైంది.! నూతన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు నెలలు కావస్తున్న తెలంగాణ తిరుపతిగా తెలంగాణ రాష్ట్రానికి యాదాద్రి దివ్య క్షేత్రం ఆదాయ దేవాలయంగా ఉన్న, అన్ని తెలిసిన నూతన కాంగ్రెస్, ప్రభుత్వం యాదాద్రి టెంపుల్ పై ప్రకటనలు చేయకపోవడంతో యాదాద్రి దివ్య క్షేత్రాన్ని నమ్మి భూమిపై పెట్టుబడులు, చేసిన లక్షలాదిమంది ప్రజల నోట్లో మట్టేనా.! నూతన ప్రభుత్వం మిగతా పనులను చేపట్టేందుకు శ్రీకారం చుడుతుందా.! (వై టి డి ఏ) మాస్టర్ ప్లాన్ పనులు చేస్తుందా.! తెలంగాణ రాష్ట్ర నికి ఆదాయం తెచ్చే "యాదాద్రి" ఆలయా పరిసరాల పనులను మర్చిపోతుందా .! వేచి చూడాలి.






## స్ఫూర్తి మహిళ డిగ్రీ కళాశాలలో ప్రపంచ కుష్టు వ్యాధి నివారణ పై అవగాహన సదస్సులో మాట్లాడుతున్న

### ఇండియన్ అసోసియేషన్ ఆఫ్

### లైప్రాలజిస్ట్ కోశాధికారి డాక్టర్ రాజ్యలక్ష్మి

### ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిరామంతపూర్ లోని స్ఫూర్తి మహిళ డిగ్రీ కళాశాలలో ప్రపంచ కుష్టు వ్యాధి నివారణపై శుక్రవారం అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లెప్రాలజిస్ట్ కోశాధికారి డాక్టర్ రాజ్యలక్ష్మి, స్ఫూర్తి విద్యా సంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ.. విద్యార్థులందరూ చర్మవ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ముఖ్యంగా శరీరంపై ఏర్పడే మచ్చలను గమనించి వాటికి స్పర్శ ఉందా లేదా అని గమనించాలన్నారు. స్పర్శ లేకపోతే వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు. ఇదే కుష్టి వ్యాధి అవ్వొచ్చు. ! కాకపోవచ్చు.!కాబట్టి విద్యార్థులందరూ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. అందుకే" ఆరోగ్యమే- మహాభాగ్యం" అని అన్నారు. మనం ఆరోగ్యంగా ఉంటేనే మన దేశం కూడా ఆరోగ్యకరంగా మారుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కుష్టు వ్యాధి లక్షణాలు వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి విద్యార్థులకు అవగాహన కలిగించారు. కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ మాట్లాడుతూ... విద్యార్థులు తమ ఇంటిని ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని .! విద్యతోపాటు మన ఆరోగ్యానికి కూడా సమయపాలన పాటించాలని సమయానికి భోజనం , సమయానికి నిద్ర ,అలా ప్రతి ఒక్కటి చూసుకోవాలని .!తెలిపారు. ప్రతి ఒక్కరు ఇంటి భోజనాన్ని అలవాటు చేసుకోవాలని బయటి ఆహారం వల్ల అనారోగ్యానికి గురవుతారని తెలిపారు. స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ ఈ కార్యక్రమంలో స్ఫూర్తి మహిళా కళాశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విజయలక్ష్మి, అబ్బాస్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



## రైల్వే అండర్ పాస్ నిర్మాణం ఆపాలని ఆర్డీవో కు వినతిపత్రం

మిర్యాలగూడ, ఫిబ్రవరి:- 2 ( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం చిల్లాపురం వెళ్లే దారిలో భగ్య గోప సముద్రం తండా వద్ద రైల్వే అధికారులు నిర్మించాలని తలపెట్టిన రైల్వే అండర్ పాస్ ను ప్రజాభిష్టం మేరకు వెంటనే ఆపాలని గ్రామస్తులు ఆర్డిఓ కు శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు రవినాయక్, ట్యాంక్ తండా సర్పంచ్ రామచందరూ, నాయకులు వినోద్ నాయక్, సైదనాయక్, మోహన్ నాయక్ లు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రవినాయక్ మాట్లాడుతూ అక్కడ అండర్ పాస్ నిర్మించాడం వలన వ్యవసాయ పనులకు సంబంధించి వరి ట్రాక్టర్లు, కోత మిషన్లు, గడ్డి లోడ్లు, స్కూలు బస్సు లకు తీవ్రమైన ఆటంకం ఏర్పడుతుందని, వర్షాకాలం వస్తే అందులో నీరు చేరి రాకపోకలకు తీవ్రమైన ఆటంకాలు ఏర్పడుతాయాని వారు పేర్కొన్నారు. రైల్వే స్టేషన్ ఏర్పాటు కోసం ఆయా గ్రామాల ప్రజలు వారి భూమిని త్యాగం చేసారని అటువంటి గ్రామాల శ్రేయస్సు కోసం నిర్మాణం ఆపాలని ఆ రోడ్డు నుండి రెండు నియోజకవర్గాలకు రాకపోకలు కొనసాగుతాయాని దీనిని దృష్టిలో ఉంచుకొని అండర్ పాస్ నిర్మాణం వెంటనే ఆపాలని వారు తెలిపారు.

## టియుడబ్ల్యూ జె ఐజెయు స్టేట్ కౌన్సిల్ మెంబర్ గా గోపాల చారి



వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా:ప్రతినిధి : ఫిబ్రవరి 2: తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్న లిస్ట్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ గా జగిత్యాల పాత్రికేయుడు రాగుల గోపాలచారి నియామకం అయ్యారు గోపాల చారి కొన్ని సంవత్సరాలు గా జర్నలిస్టు యూనియన్ కు వివిధ రకాలుగా సేవలందిస్తూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా జర్నలిస్టు యూనియన్ కు రెండు పర్యాయాలు జిల్లా సంయుక్త కార్యదర్శి పని చేసిన సేవలు గుర్తించి తెలంగాణ స్టేట్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర కమిటీ నియమించింది ఈ సందర్భంగా రాగుల గోపాలచారి మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధన సమస్యల పరిష్కారానికి జిల్లా కమిటీ సహకారంతో కృషి చేస్తానని అన్నారు తన నియామకానికి కృషిచేసిన రాష్ట్ర కమిటీకి ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు జె సురేందర్ కుమార్ ఎండి ఇమ్రాన్ టి యు డబ్ల్యూ జే ఐ జేయు జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు చీటీ శ్రీనివాసరావు ఏ ప్రదీప్ కుమార్ సీనియర్ జర్నలిస్టులకు జగిత్యాల జిల్లా పాత్రికేయులకు గోపాలాచారి కృతజ్ఞతలు తెలిపారు గోపాలాచారి నియామక పట్ల జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్న0 కిషన్ రెడ్డి తదితరులు హర్షం వ్యక్తంచేశారు




## ప్రభుత్వ భూములను కాపాడాలి

## జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించాలని చౌటుప్పల్ పట్టణంలో జర్నలిస్టుల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 02 చౌటుప్పల్ పట్టణంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ చౌటుప్పల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు శుక్రవారం నుంచి రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.చౌటుప్పల్ లోని వలిగొండ రోడ్డులో గల 113,114 సర్వే నెంబర్లలో గల ప్రభుత్వ భూములలో ఇళ్ల స్థలాలు కేటాయించాలని అదే భూమిలో వర్కింగ్ జర్నలిస్టులు దీక్ష నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ ఇళ్ల స్థలాల కేటాయింపులో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ అధికారులు స్పందించి నిరుపేదలైనటువంటి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు.తమకు ఇళ్ల స్థలాలు కేటాయించేంతవరకు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు ఎర్రసాని సతీష్ యాదవ్( సూర్య),పిసాటి నాగరాజు రెడ్డి(ఆంధ్రజ్యోతి),సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి( వార్త),తంబరేణి రవీందర్(సాక్షి టీవీ),బోదుల నరేష్ (న్యూస్360),తొర్పునూరి సాయిలు గౌడ్(బి ఆర్ కె),కొండమడుగు శ్రవణ్ కుమార్(సమర శంఖం),శ్యామల లింగస్వామి(నగర నిజం),పల్లపు కృష్ణ(నినాదం),కత్తుల రవి(మెట్రో ఉదయం),ఆరుట్ల లింగస్వామి(వార్త మిర్రర్),బొమ్మ మల్లేష్(ప్రజా జ్యోతి), ఉదరి శంకర్ (క్రైమ్ మిర్రర్), వరికుప్పల తోనేశ్వర్(ప్రజా జాగృతి),కరంటోతు లింగనాయక్ (నవ తెలంగాణ),మంచికంటి రమేష్ గుప్తా(సత్యా న్యూస్),కనకమోని శ్రీనివాస్ (%ఎజతీ%) తదితరులు పాల్గొన్నారు..



## సాగర్ ఎడమ కాలువకు

## ఎస్ ఎల్బీసీవరద కాల్వకు నీటిని విడుదల చేయాలి

## మంత్రి ఉత్తమ్ కు రైతు సంఘం వినతి

మిర్యాలగూడ, ఫిబ్రవరి :- 2 (వార్త మిర్రర్) నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టుకు, ఎస్ఎల్బీసీ, వరద కాలువకు నీటిని విడుదల చేయాలని పౌరసరఫరా శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి శుక్రవారం హైదరాబాదులో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో తీవ్ర వర్షాభావం కారణంగా తాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. రానున్న వేసవి కాలంలో ఉమ్మడి జిల్లాలో తాగునీటి ఇబ్బంది ఏర్పడే అవకాశం ఉందని చెప్పారు. భూగర్భ జలాలు పెంచేందుకు తక్షణమే చెరువులు కుంటలు నింపాల్సిన అవసరం ఉందన్నారు. ఎడమ కాలుకు నీటిని విడుదల చేసి చెరువులు కుంటలు నింపాలని కోరారు. చెరువులు కుంటలు నింపితే ఉమ్మడి నల్గొండ జిల్లాలో భూగర్భ జలాలు పెరిగి తాగునీటి సమస్యలు పరిష్కారం అయ్యేందుకు అవకాశం ఉందన్నారు. స్పందించిన మంత్రి సంబంధిత ఎన్ఎస్పి ఎస్ఈ కు ఫోన్ చేసి నీటి విడుదలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ, సూర్యాపేట సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, మల్లు నాగార్జున రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరపల్లి వెంకటేశ్వర్లు, బండ శ్రీశైలం, పారేపల్లి శేఖర్ రావు తదితరులు ఉన్నారు.



## వలిగొండ ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 2యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశం ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా వలిగొండ ఎస్సైగా భాద్యతలు స్వీకరించిన డి మహేందర్ లాల్ ను గురువారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బరిశెట్టి వెంకటేశం నాయకులు జక్కల శ్రీశైలం,మెడబోయిన మల్లేశం,పోషబోయిన బొందయ్య తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి ఇకనైనా"అతిథి" పాత్రల నాయకులను నమ్ముకునే కంటే పార్టీని నమ్ముకున్న నాయకులకే ఎమ్మెల్యేగా ఎంపీగా అవకాశాలు ఇవ్వాలి

### యాదాద్రి భువనగిరి జిల్లా

### బిజెపి నాయకుల, కార్యకర్తల నూట ఈ మాట



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిభారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రతి ఎన్నికల్లో, ఉప ఎన్నికల్లో "అతిథి"పాత్ర నాయకులకు అవకాశాలు ఇచ్చే పార్టీని నమ్ముకున్న నాయకులని కార్యకర్తలని అవమానించే బదులు.! అతిథి పాత్ర నాయకులను పక్కనపెట్టి పార్టీకి పునాదులు వేసి.! ప్రాణాలకు తెగించి.! "అయోధ్య ఉద్యమం" నుంచి "ఆల్ కబీర్ "పోరాటం వరకు, కాంగ్రెస్, కమ్యూనిస్టుల,ను నెక్సలిజాన్ని ఎదిరించి, అదరక, బెదరక ,పార్టీని నమ్ముకుని.! భారతీయ జనతా పార్టీ జెండాలు గ్రామ గ్రామాన ఎగరవేసి.! పార్టీ కోసం పనిచేస్తున్న సీనియర్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు" దోనూరి వీరారెడ్డి, యాస అమరేందర్ రెడ్డి, బొబ్బిళ్ళ మురళి మనోహర్ రెడ్డి, కోమటి వీరేశం, గుజ్జుల సురేందర్ ,,, లాంటి మరెందరో నాయకుల కు ఎమ్మెల్యేలుగా.!అవకాశాలు ఇవ్వాలని యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు కార్యకర్తల నోట ఈ మాట.! మునుగోడు ఉప ఎన్నికల్లో అతిథి పాత్ర నాయకుడు.!నిలబడితే పార్టీకి ఒరిగిందేమీ లేదు.! తిరిగి మళ్లీ ఎలక్షన్ లో అతిథి పాత్ర నాయకునికి అవకాశం ఇస్తే, పార్టీకి ఒరిగిందేమీ లేదు.! అదే పార్టీని నమ్ముకుని పని చేస్తున్న మునుగోడు నియోజకవర్గ అభ్యర్థిగా దోనూరి వీరారెడ్డి ని నిలబెడితే పార్టీ తలెత్తుకొని నిలబడేది.!మునుగోడు నియోజకవర్గంలో. ! చేసిన తప్పిదాలను భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంటు ఎన్నికల్లో అభ్యర్థిగా"అతిథి పాత్ర నాయకుని కాకుండా పార్టీ కోసమే పని చేస్తున్న నాయకులని నిలబెట్టాలని.! ప్రతి గ్రామ మండల నియోజకవర్గ జిల్లా నాయకులు బలంగా.! కోరుకున్నప్పటికీ భారతీయ జనతా పార్టీ అధిష్టానం, రెండు రూపాయల కోసమో.! నాలుగు ఓట్ల కోసమో.! మళ్లీ అతిథి నాయకులకు అవకాశం ఇస్తే.! జిల్లాలో భారతీయ జనతా పార్టీ నిలబడడం కష్టమని.! భారతీయ జనతా పార్టీని నమ్ముకున్న నాయకులు, కార్యకర్తలు, నిరుత్సాహంతో ఉన్నారు అనేది నిజం.! భారతీయ జనతా పార్టీ ఆలోచించాలి.! రాబోయే రోజుల్లో అధికారంలోకి వచ్చేది, భారతీయ జనతా పార్టీ అనేది రాష్ట్ర ప్రజలు బలంగా నమ్ముతున్నప్పటికీ.! భారతీయ జనతా పార్టీ అధినాయకత్వం మాత్రం ప్రతి ఎన్నికలలో క్షణికావేశంతో.! ఇతర పార్టీల నుంచి వెలివేసిన! అతిథి పాత్ర నాయకులను తెచ్చుకొని పోటీల్లో దింపడంతో భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు ముఖ్యంగా అభిమానులు తీవ్ర నిరుత్సాహంతో ఉన్న విషయాన్ని పార్టీ పెద్దలు గ్రహించాలి అనేది నిజం.! రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో అధిష్టానం కళ్ళు తెరిచి పార్టీని నమ్ముకున్న ప్రజా నాయకులను అభ్యర్థులుగా ప్రకటిస్తే నేడు ఓటమి చెందవచ్చు ,రేపు గెలవడం తథ్యం.! అనే నిజాన్ని భారతీయ జనతా పార్టీ అధినాయకత్వం గ్రహించాలని.! ప్రతి ఒక్కరి మాట. ఇకనైనా భారతీయ జనతా పార్టీ అధినాయకత్వం కండ్లు తెరవాలి.! ఎన్నికల కథనరంగంలోకి పార్టీ సీనియర్ నాయకులను దింపాలి.! ఇది రాజకీయ విశ్లేషకుల మాట.! సేకరణ వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్



## తెలంగాణ సగర సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ని ఆవిష్కరించిన యాదాద్రి భువనగిరి జిల్లా సగర సంఘం నాయకులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటలో తెలంగాణ రాష్ట్ర సగర సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ని యాదాద్రి భువనగిరి జిల్లా సగర సంఘం నాయకులు ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా సగర సంఘం అధ్యక్షులు బురుపల్లి నరసింహ సగర, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అతీనారపు అర్జున్ సగర, రామన్నపేట అధ్యక్షులు నరసింహ సగర, పుత్రులు కోశాధికారి సుదర్శన్ సగర, కరుణాకర్ సగర, ఆనంద్ కుమార్ సగర, శ్రీనివాస్ సగర, తదితరులు సాగర సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్నారు



## క్రియేటర్ సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సేవలకు పుట్టపాక అంబులెన్స్ అంకితం

### హెల్ప్ లైన్ కేంద్రం ఏర్పాటు

### ఉచిత మెగా వైద్య ఆరోగ్య శిబిరం ట్రస్ట్ చైర్మన్- సామల భాస్కర్



సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్ : నారాయణపూర్ మండల పుట్టపాక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద క్రియేటర్ సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా ట్రస్ట్ చైర్మన్ సామల భాస్కర్ పుట్టపాక గ్రామ ప్రజల సేవలకు అంబులెన్స్ ను అంకితం చేశారు. ట్రస్ట్ చైర్మన్ సామల భాస్కర్ మాట్లాడుతూ అంబులెన్స్ ద్వారా ప్రజల ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పేషెంట్ కు అత్యవసర సమయంలో 24 గంటలు అందుబాటులో ఉండి వారిని తక్షణమే హాస్పిటల్ కు తీసుకు వెళ్ళి వైద్యం చేయించడం జరుగుతుందని. ఆరోగ్య సమస్యలపై సమాచారం ఇచ్చి, ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం చేయించడం, వారికి సీఎం రిలీఫ్ ఫండ్ గాని ఎల్ఓసి ద్వారా గాని వైద్య ఖర్చులు వచ్చే విధంగా చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా అత్యవసర సేవల నిమిత్తం హెల్ప్ లైన్ కేంద్రం ఏర్పాటు చేసి సెల్ నెంబర్ 9542912346 కు ఫోన్ చేసి సర్వీసులు పొందగలరని తెలియజేశారు. సర్పంచ్ గా 5 సంవత్సరములు పూర్తి అయిన సందర్భంగా గ్రామ ప్రజలకు ధన్యవాదములు తెలియజేసినారు అదేవిధంగా గ్రామ సర్పంచ్ గా ఐదు సంవత్సరములు గ్రామ అభివృద్ధి కొరకు ఎక్కడ చేయని విధంగా మన గ్రామంనకు ఎక్కువ నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశారని వచ్చిన గ్రామ ప్రముఖులు కొనియాడారు. సర్పంచ్ గా గ్రామ ప్రజలు ఎన్నుకొని ఎంతో పుణ్యం చేసుకున్నారని వాటి పుణ్యఫలతమే ఈనాటి గ్రామ అభివృద్ధి జరిగిందని శాలువాలతో, పూలమాలలతో పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా సత్కరించినారు. తదనంతరం కామినేని హాస్పిటల్, ఎల్బీనగర్ వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగినది.ఉచిత మెగా వైద్య ఆరోగ్య శిబిరంలో జనరల్ చెకప్,బీపీ,షుగర్,ఆప్తమాలజీవైద్య పరీక్షలను డాక్టర్లుడా. స్టెల్లా,డా. మోనా,డా. వర్షడా. వర్షవీరితోపాటు నర్సులు పూర్ణిమ, నవ్యశ్రీ, సనిజ, షాని, ఆకాష్ లతో పాటు మార్కెటింగ్ బాలక్రిష్ణ వైద్య సేవలను నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు ఇచ్చినారు.చికిత్స అవసరమైన వారిని గుర్తించిన ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైద్యం చేయిస్తామని వైద్యులు తెలిపారు.ఈ కార్యక్రమానికి కెనరా బ్యాంక్ మేనేజర్ ప్రణీత్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు హనుమంత్ , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి విమల , మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కత్తుల లక్ష్మయ్య, సీనియర్ నాయకులు దేప విప్లవ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి మహిళా సంఘం ఉపాధ్యక్షులు సామల విజయలక్ష్మి, యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు గజం పుష్పలత, గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ దోటి లింగయ్య, చుక్క జయమ్మ అబ్బయ్య, ఐతరాజు రాములు, హెల్త్ ఏఎన్ఎం మల్లికార్జున్ %ఛ% ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, రైతు సమన్వయ కన్వీనర్, వివో లు క్రిష్ణ, జయశ్రీ, రాధిక, మహిళా సంఘ బంధం లీడర్లు, మహిళా సమ భావన సంఘం సభ్యులు, సిల్క్ సంఘం మాజీ అధ్యక్షులు గజం బుచ్చిరాములు, అఖిలపక్ష నాయకులు, బిజెపి పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నెల్లికంటి శ్రీశైలం, కార్యదర్శి గూడెల్లి బాలరాజు, పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గజం హనుమంతు, ఉపాధ్యక్షులు గజం వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి కర్నాటి శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ మండల కార్యవర్గ సభ్యులు బొమ్మకంటి స్వామి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు సుక్క బిక్షపతి, పిట్ట పెంటయ్య, చిలుకూరి రమేష్, తిరందాసు హరిబాబు, గుర్రం బిక్షపతి, గజం వెంకటేశ్వర్లు, గంగాదేవి ముత్యాలు, మల్లారి రామకృష్ణ, కుకుడాల నరసింహ, జోకు ఆంజనేయులు, చుక్క యాదయ్య, ఏర్పుల గాలయ్య, సుక్క గణేష్, గజం ప్రభు, పిట్ట భాస్కర్, గ్రామ ప్రముఖులు, గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.





## సంస్థాన్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు అల్పాహార పదార్థాలని పంపిణీ చేసిన

### స్ఫూర్తి విద్య సంస్థల చైర్మన్ పూర్వ విద్యార్థి రాపర్తి సురేష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిసంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు సాయంత్రం అల్పాహారం తీసుకొనుటకు సుమారు 30 వేల రూపాయల బిస్కెట్స్, స్నాక్స్ ,స్ఫూర్తి కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ శుక్రవారం హాజరై అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను చదువుకున్న, నా పాఠశాలకు, ఏదైనా చేయాలనే ఉద్దేశంతో, గత ఎనిమిది సంవత్సరాలుగా పదవ తరగతి పాఠశాల విద్యార్థులకు పరీక్ష సమయంలో "ఆల్ ఇన్ వన్" బుక్స్ లను ప్రతి సంవత్సరం అందజేశానని పాఠశాలకు ఏ అవసరం వచ్చిన ఎన్నో సందర్భాల్లో వారికి కావాల్సిన వస్తువులను అందజేశానని తెలిపారు రాపర్తి సురేష్ గౌడ్ ఇదే పాఠశాలలో ఉపాధ్యాయులు నాకు ఫోన్ చేసి పదవ తరగతి విద్యార్థులకు జరుగుతున్న ట్యూషన్ సమయంలో స్నాక్స్ అల్పాహారం సంబంధించిన ఆహార పదార్థాలను అందించాలని తెలిపారు తక్షణమే స్పందించిన నేను ఈరోజు ఇలా మీ ముందుకు వచ్చి అందజేయడం జరిగింది అని అన్నారు రాపర్తి సురేష్ గౌడ్ ఈ సంవత్సరం 10 వ తరగతి ఫలితాలలో 10 గ్రేడ్ సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయల చొప్పున ప్రోత్సాహక బహుమతులు అందజేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. రాపర్తి సురేష్ గౌడ్ ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, రమాదేవి, పాఠశాల ఎస్ఎంసి మాజీ చైర్మన్ సోమనబోయిన కృష్ణ కుమార్ యాదవ్, రాచప్ప సమితి ప్రధాన కార్యదర్శి సూరపెల్లి , విడం సాయి కిషోర్ అచ్చిని ప్రవీణ్ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులు కరెంటు మీటరుకు మీ ఫోన్ నెంబర్ను లింకు చేసుకోవాలి



మిర్యాలగూడ, ఫిబ్రవరి :- 2 (వార్త మిర్రర్)మిర్యాలగూడ విద్యుత్ శాఖ డిఈ వెంకటేశ్వర్లు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ మిర్యాలగూడ డివిజన్ పరిధి లోని విద్యుత్తు వినియోగదారులు కరెంట మీటర్ కు మీ ఫోన్ నెంబర్ లింక్ చేసుకోవాలని వినియోగదారులను కోరారు. వినియోగదారుల కరెంట్ బిల్లులు, విద్యుత్తులో ఏ అంతరాయం జరిగినా సమస్యలు ఏమిటో కరెంటు ఎప్పుడు వస్తుందో లింక్ చేసిన ఫోనుకు మెసేజ్ వస్తుందని వివరించారు. ఎలక్ట్రికల్ బిల్లు ఎంత వచ్చింది మెసేజ్ రావటంతో పాటు, బిల్లు కడితే మెసేజ్ వస్తుందని అన్నారు. అందువల్ల విద్యుత్తు వినియోగదారులు అందరు ఎన్ని కరెంటు మీటర్లు ఉన్న ఏ మీటర్ కు ఆ మీటర్ ఫోన్ నెంబర్ లింక్ లేదో ఆ మీటర్ కి మీ ఫోన్ నెంబర్ లింక్ చేసుకోవాలిసిందిగా కోరుకుంటున్నాము. దీనికి సంబందించిన లింక్ https:// tssouthern power.com/ updatemobilenumber.లింకుగురించి తెలియని వారు మా విద్యుత్ ఉద్యోగులు మీటర్ రీడింగ్ తీయటానికి మీ ఇంటి వద్దకు వచ్చిన వారికి కరెంటు మీటర్ సర్వీస్ నెంబర్ మీ పేరు మీ సెల్ ఫోన్ నెంబర్ వివరాలు తెలియజేయవలసిందిగా కోరారు.



## భువనగిరి టౌన్ నూతన సీఐని సన్మానించిన పల్లగొర్ల మోదీరాందేవ్

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 2యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి టౌన్ నూతన సీఐ సురేష్ కుమార్ నుఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి సన్మానించిన బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ వారు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ అగ్రవర్ణ పేదలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని,త్వరలో ఎలక్షన్స్ ఉన్నందున రాజకీయ ఒత్తులకు లోన్ అవుతున్నందున టౌన్ లో పోలీస్ పికేట్లు ఏర్పాటు చేయాలని మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని అందరికీ సమాన న్యాయం జరిగేలా చూడాలని కోరారు.సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవికుమార్,మహేష్, లింగస్వామి,అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరి నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావును కలిసిన యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

భువనగిరి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావును కలిసిన,యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్ ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థిగా పైళ్ళ శేఖర్ రెడ్డికి అవకాశం ఇస్తే అత్యంత భారీ మెజార్టీతో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ప్రజలు గెలిపించుకుంటారని తెలిపారు అబద్ధపు 6 గ్యారంటీల ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టిన కాంగ్రెస్ పార్టీని మా జిల్లా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు ఆర్ శ్రీనివాస్



## ఘనంగా ఉపాధిహామీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలులి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ టివి ఫిబ్రవరి 02: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆత్మకూరు(ఎం) మండల కేంద్రం కట్ట మైసమ్మ దేవాలయం వద్ద ఉపాధిహామీ కూలీలు, ఉద్యోగులు, సిబ్బంది సమక్షంలో ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ కేక్ కట్ చేసి మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి లేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న బడుగు బలహీన వర్గాలను ఆదుకొనే లక్ష్యంతో ఆనాడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నేడు గ్రామాభివృద్ధి మరియు సంక్షేమంలో భాగస్వామ్యం కావడం నేడు ఉపాధి హామీ పథకం 19 వ వసంతంలో అడుగుపెట్టడం హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎండీ నిరంజన్ వలీ, ఏపిఓ బి రమేష్, పంచాయతీ కార్యదర్శి తుమ్మల ఆనంద్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్, నాయకులు కట్టేకోల హన్మంతు గౌడ్, ఎద్దు వెంకటేశ్వర్లు , పైళ్ళ దామోదర్ రెడ్డి,రంగ స్వామి,కోరే కనకయ్య, ఎలగందుల సైదులు, కొండపల్లి ముత్యాలు, ఉపాధి హామీ సిబ్బంది యాది రెడ్డి, శ్రీశైలం, సత్యనారాయణ మరియు కూలీలు పాల్గొన్నారు.



## మీ ఆశీర్వాదం ఉంటే
## గ్రామ అభివృద్ధికై అనునిత్యం మీ వెంటే ఉంటా
### సర్పంచ్ ఓరుగంటి అశోక్ రెడ్డి
### ఘనంగా సర్పంచ్ ఆత్మీయ వీడ్కోలు పలికిన గ్రామ యువకులు

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 2

సిద్ధిపేట జిల్లా కోహెడ మండలంలోని గుండారెడ్డిపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా గత 5సంవత్సరాలుగా గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం,గ్రామం అభివృద్ధి సంక్షేమము వైపు తీసుకువెళ్లిన సర్పంచ్ ఓరుగంటి అశోక్ రెడ్డి, పదవీకాలం ముగియడంతో శుక్రవారం రోజున గ్రామ యువకులు, గ్రామపంచాయితి సర్పంచ్ ని ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.గ్రామ పంచాయితీ సర్పంచ్,పాలకవర్గం చేసిన సేవలు కొనియాడి శాలువాతో సన్మానించి బహుమతి ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఓరుగంటి అశోక్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలు పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రాలు, దేశాలు అభివృద్ధి వైపు పయనిస్తాయని అన్నారు.గత అయిదు సంవత్సరాలుగా ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్లామని ఈ అయిదు సంవత్సరాలు నిరంతరం ప్రజా సేవకే అంకితం అయ్యానని, ఎల్లవేళలా కూడా మీకు అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యలను పరిష్కరిస్తానని,అలాగే వివిధ గ్రామాభివృద్ధి పనులను వివరించి గ్రామ అభివృద్ధికి సహకరించిన పాలకవర్గానికి ఓటువేసి గెలిపించి నన్ను సర్పంచ్ గా అవకాశం కల్పించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ యువకులు సభను ఉద్దేశించి మాట్లాడుతూ 5 సంవత్సరాల కాలంలో ఎంతోగానో అభివృద్ధి చేసారని,ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చిన ముందుండి అదుకున్నారని తెలుపుతూ,భవిష్యత్తులో మీరు మరెన్నో ఉన్నత పదవులు రావాలని భగవంతుడి కృప మిపై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మిద్దెల రాములు,వార్డు సభ్యులు తుల్ల సంతు,నక్కా యాదగిరి, శేఖర్,గ్రామప్రజలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పైళ్ళ శేఖర్ రెడ్డి నీ భువనగిరి పార్లమెంటు అభ్యర్థిగా ప్రకటించాలి
### అత్యంత భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయం
### యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిభువనగిరి పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థిగా పైళ్ల శేఖర్ రెడ్డిని అభ్యర్థిగా ప్రకటిస్తే. ! గెలుపు అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలిపారు భువనగిరి పార్లమెంటు పరిధిలో పళ్ళ శేఖర్ రెడ్డి సేవా కార్యక్రమాలు తనకున్న మంచి పేరు కలిసొస్తుందని తెలిపారు. ! భువనగిరి పార్లమెంటు అభ్యర్థిగా పైళ్ల శేఖర్ రెడ్డి రంగంలో ఉంటే అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమని అన్నారు,యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్

## ఒకే ఇంట్లో అక్క, చెల్లెళ్లకు ప్రభుత్వ ఉద్యోగాలు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 2 .స్టాఫ్ నర్స్ ఫలితాలలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వాసులు ఏసుదాసు, సరోజినీ దంపతుల కుమార్తెలు అల్వాల్ కు చెందిన వి. నవరత్నకుమారి (అక్క), నాచారం కు చెందిన బండ నవితరావు (చెల్లి) స్టాఫ్ నర్స్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రభుత్వ ఉద్యోగం సాధించారు. కొద్ది రోజుల్లో వారు పోస్టుల్లో బాధ్యతలు చేపట్టనున్నారు. అధికారుల చేతుల మీదుగా వీరు నియామక పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా అక్క చెల్లెల్లు ఓయూలో మాట్లాడుతూ ఎంతో కష్టపడి చదివి తాము స్టాఫ్ నర్స్ పరీక్షలు రాశామని తమకు ఉద్యోగం రావడంతో చాలా ఆనందంగా ఉందని సంతోషం వెలిబుచ్చారు. ఈ సందర్భంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు సమాజంలో గౌరవంగా తల ఎత్తుకొని తిరిగినప్పుడే పూలే, అంబేద్కర్ ఆశయాలను సాధించిన వారవుతారని బహుజన ఉద్యోగ సంఘాలు అక్క చెల్లెళ్లను అభినందించారు. ఉద్యోగం సంపాదించిన అక్కచెల్లెళ్లకు కుటుంబ సభ్యులు, సన్నిహితులు, స్నేహితులు శుభాకాంక్షలు తెలిపారు.



## పద్మశ్రీ గ్రహీత కేతావత్ సోమ్లా నాయక్ ను
## ఘనంగా సన్మానించిన డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి

సికింద్రాబాద్,వార్త మిర్రర్ ఫిబ్రవరి 2....లంబాడి జాతిని జాగృత పరిచి వారిని విద్య, ఆధ్యాత్మికం వైపు మళ్లించేందుకు పద్మశ్రీ గ్రహీత కేతావత్ సోమ్లాల్ నాయక్ చేసిన కృషి ఎంతో గొప్పదని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి పేర్కొన్నారు. సాహిత్యంలో ఇటీవల జానపద కళాకారుడైన కేతావత్ సోమ్లాల్ నాయక్ కు పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా నగరంలో ని ఆయన నివాసంలో నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డి దంపతులు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, కార్మిక విభాగం విఆర్ఎస్ అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి మాట్లాడుతూ పద్మశ్రీ సోమ్లా నాయక్ ను సన్మానించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆయన లంబాడీల కోసం చేసిన కృషి పట్టుదల ఎంతోమందికి స్ఫూర్తిదాయకమన్నారు. అనంతరం పద్మశ్రీ అవార్డు గ్రహీత సోమ్లా నాయక్ మాట్లాడుతూ తమ జాతిని ఆధ్యాత్మికం వైపు మళ్లించేందుకు లంబాడి భాషలో భగవద్గీతను రాయడం జరిగిందన్నారు. భగవంతుడు శ్రీకృష్ణుడు చెప్పిన ధర్మం జీవన విధానం గీతా బోధనలను బంజారాలకు అందజేసేందుకు లంబాడి భాషలో పుస్తకాలను రాయడం జరిగిందన్నారు. తన కృషిని భారత ప్రభుత్వం గుర్తించి పద్మశ్రీ ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు సంజయ్ జైన్ తో పాటు పలువురు పాల్గొన్నారు



## ఘనంగా ఉపాధిహామీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 02: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆత్మకూరు(ఎం) మండల కేంద్రం కట్ట మైసమ్మ దేవాలయం వద్ద ఉపాధిహామీ కూలీలు, ఉద్యోగులు, సిబ్బంది సమక్షంలో ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ కేక్ కట్ చేసి మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి లేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న బడుగు బలహీన వర్గాలను ఆదుకొనే లక్ష్యంతో ఆనాడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నేడు గ్రామాభివృద్ధి మరియు సంక్షేమంలో భాగస్వామ్యం కావడం నేడు ఉపాధి హామీ పథకం 19 వ వసంతంలో అడుగుపెట్టడం హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎండీ నిరంజన్ వలీ, ఏపిఓ బి రమేష్, పంచాయతీ కార్యదర్శి తుమ్మల ఆనంద్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్, నాయకులు కట్టేకోల హన్మంతు గౌడ్, ఎద్దు వెంకటేశ్వర్లు , పైళ్ళ దామోదర్ రెడ్డి,రంగ స్వామి,కోరే కనకయ్య, ఎలగందుల సైదులు, కొండపల్లి ముత్యాలు, ఉపాధి హామీ సిబ్బంది యాది రెడ్డి, శ్రీశైలం, సత్యనారాయణ మరియు కూలీలు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ నాయకుడు అన్వర్ మాతృమూర్తి ఇటీవల మరణించిన విషయం తెలుసుకుని పరామర్శించిన తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 02 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులు ఎండీ అన్వర్ మాతృమూర్తి ఇటీవలే మరణించగా శుక్రవారం మాసాయిపేటలో అన్వర్ ఇంటికి వెళ్లి పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి .వీరివెంటా బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## భువనగిరి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న జడ్పీ చైర్మన్ ఎల్మినేటీ సందీప్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 02 : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి టౌన్ శ్రీ సాయి కన్వెన్షన్స్ లో భువనగిరి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట శాసనసభ సభ్యులు తన్నీరు హరీష్ రావు , మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ సభ్యులు గుంట కండ్ల జగదీశ్ రెడ్డి , జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి , స్థానిక మాజీ శాసనసభ సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి , బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి , రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి , జిట్ట బాలకృష్ణ రెడ్డి , జిల్లా మరియు నియోజకవర్గ స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మృతుడు చిన్నం బుచ్చయ్య కుటుంబానికి 5000/- రూ,,ఆర్థిక సహాయాన్ని కెహెచ్ఛ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరీదీప్ రెడ్డి నుండి తాజా మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ చెతులమీదుగా అందచేత

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 02 :యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం కోరటికల్ గ్రామంలో బీఆరెస్ పార్టీ కార్యకర్త చిన్నం బుచ్చయ్య అనారోగ్యంతో పరమపదించారు. వారి కుటుంబాన్ని గ్రామ తాజా మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ పరామర్శించి వారి కుటుంబానికి కెహెచ్ఛ్ఆర్ ఫౌండేషన్ అధినేత బీఆరెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో వారి కుటుంబానికి 5000? రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆరెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నరుకుడుబిందెల సైదులు, సెక్రటరీ జనరల్ చుంచు శ్రీనివాస్, కురుమ సంఘం అధ్యక్షులు చిన్నం యాదగిరి, కురుమ సంఘం మాజీ అధ్యక్షులు చిన్నం ఇస్తారి, బీఆరెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎరుకల రాములు గౌడ్, బీఆరెస్వీ మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, మాజీ వార్డు సభ్యులు చుంచు చంద్రయ్య, చిన్నం కొమురయ్య,గంధశీల భిక్షపతి, చిన్నం సోమయ్య,బండ అంజయ్య చిన్నం బీరయ్య,బండ నర్సయ్య, చిన్నం అయిలయ్య, బుర్ర మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీ పాలక మండలి పదవి ముగింపు సందర్భంగా సన్మానించిన పంచాయతీ కార్యదర్శి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 02 :యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామ పంచాయతీ నందు శుక్రవారం రోజు గ్రామ పంచాయతీ పాలక మండలి పదవి ముగింపు సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సర్పంచ్ కొమిరెల్లి రాంరెడ్డి, ఉప సర్పంచ్ తోల్పునూరి అంజయ్య గౌడ్, కోస్న అంజయ్య యాదవ్, తోటకూరి సంధ్య మల్లేషం యాదవ్, నాగం వసంత సత్తిరెడ్డి, కొమిరెల్లి మాధవరెడ్డి, బట్టు గంగమ్మ వీరయ్య, బట్టు నవీన్, గొడ్డటి సుశీల ఎల్లయ్య యాదవ్ లను శాలువాలతో ఘనంగా సన్మానం నిర్వహించారు.అనంతరం అంగన్వాడీ టీచర్ బట్టు వైష్ణవి నరేష్ ,ఆయా ఎండీ నస్రీన్ బేగం సర్పంచ్ ని సన్మానించి స్వీట్లు పంచారు.మరియు గ్రామ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు గొడ్డటి ఎల్లయ్య యాదవ్ గ్రామ పంచాయతీ పాలక మండలి సభ్యులను శాలువాలు కప్పి సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పదవి ఉన్నను పదవి లేకున్నను గ్రామ అభివృద్ధికి ఏల్లావేలలా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బందిపై కఠినంగా వ్యవహరించినది గ్రామ పాలనకు సంబంధించి మాత్రమే అని వ్యక్తిగతంగా ఎవరిపైన ఎలాంటి వైషమ్యాలు లేవని అలా బావించినట్లు అయితే అందుకు క్షంతవ్యుడిననీ అన్నారు.అనంతరం కార్యదర్శి మాట్లాడుతూ గ్రామ పరిపాలనలో పూర్తి సహకారం అందించిన సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు మెంబర్లకు ధన్యవాదాలు తెలిపారు. ఉపాధి హామీ పథకం ఏఫ్ఏ రవిందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలోని పనులకు సంబంధించి పూర్తి సహకారం అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమిరెల్లి రాంరెడ్డి, ఉప సర్పంచ్ తోల్పునూరి అంజయ్య గౌడ్,వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శి వి రమేష్, ఏఫ్ఏ ఎన్ రవిందర్ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది కోల మచ్చగిరి గౌడ్, కోల మల్లయ్య గౌడ్,దేవరాజు రాజశేఖర్, వేముల రాములమ్మ, బట్టు బిక్షపతి, గ్రామస్తులు గొడ్డటి ఎల్లయ్య యాదవ్, తుమ్మల గోపాల్ రెడ్డి, నోముల అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## మలిపెద్ది రాజిరెడ్డి ఇటీవల మరణించిన విషయం తెలిసిన వెంటనే వారి కుమారులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 02 : యాదాద్రి భువనగిరి గుండాల మండలం సీతారాంపురం గ్రామ మాజీ సర్పంచ్ మలిపెద్ది మాధవిమాధవరెడ్డి, ఆంధ్రజ్యోతి విలేకరి మలిపెద్ది ప్రభాకర్ రెడ్డిలను ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ పరామర్శించారు. ఇటీవల ప్రభాకర్ రెడ్డి తండ్రి రాజిరెడ్డి అనారోగ్యంతో మరణించారు. దీంతో భిక్షమయ్య గౌడ్ మాజీ ఎమ్మెల్యే శుక్రవారం రోజు వారి కుటుంబాన్ని పరామర్శించారు



## ఇంద్రవెల్లి సభకు హాజరైన శంకర్‌పల్లి కాంగ్రెస్ నాయకులు

శంకర్‌పల్లి: ఫిబ్రవరి 02: (వార్త మిర్రర్ న్యూస్): తెలంగాణ పునర్నిర్మాణ సభ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఇంద్రవెల్లి లో శుక్రవారం జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. శంకర్‌పల్లి మండల కేంద్రం నుండి కాంగ్రెస్ నాయకులు ఇంద్రవెల్లి సభలో పాల్గొన్నారు. సభకు హాజరైన వారిలో సీనియర్ నాయకులు అనంత్ రెడ్డి, ప్రశాంత్ కుమార్, శ్రీకాంత్ ముదిరాజ్, మల్లికార్జున్ ఉన్నారు.






## గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన షురూ: ఎంపీడీవో వెంకయ్య గౌడ్

శంకర్‌పల్లి: ఫిబ్రవరి 02: (వార్త మిర్రర్ న్యూస్): సర్పంచుల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు శంకర్‌పల్లి మండల పరిధిలోని గ్రామపంచాయతీల్లో శుక్రవారం నుంచి ప్రత్యేకాధికారుల పాలన ప్రారంభం అయ్యిందని ఎంపీడీవో వెంకయ్య గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎండిఓ వెంకయ్య గౌడ్ మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో మాట్లాడుతూ తహశీల్దార్, ఎంపీవో, డీటీ, ఆర్ఎ, ఇంజినీర్లు, ఎంఈవో, ఇతర గెజిటెడ్ స్థాయి అధికారులను ప్రభుత్వం ప్రత్యేకాధికారులుగా నియమించిందని పేర్కొన్నారు. గ్రామ కార్యదర్శులకు, ప్రత్యేక అధికారులకు గ్రామ పరిపాలన పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పదేళ్ల తర్వాత గ్రామాలు మళ్లీ ప్రత్యేక పాలనలోకి వెళ్లాయని తెలియజేశారు.

## సిటిజన్ ఫస్ట్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ సౌత్ చైర్ పర్సన్ షాలినీ జాదవ్ యొక్క సోషల్ యాక్టివిజం జర్నీ



శంకర్‌పల్లి: ఫిబ్రవరి 02: (వార్త మిర్రర్ న్యూస్): అంకితభావం కలిగిన సామాజిక కార్యకర్త అయిన షాలినీ జాదవ్ 2015లో సిటిజన్ ఫస్ట్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ సౌత్ చైర్‌పర్సన్‌గా తన ప్రభావవంతమైన ప్రయాణాన్ని ప్రారంభించారు. ప్రస్తుతం జాతీయ ఉపాధ్యక్షురాలిగా కొనసాగుతున్న ఆమె సానుకూల మార్పుకు చోదక శక్తిగా నిలిచారు. తమిళనాడు యూనివర్శిటీ నుండి సోషల్ యాక్టివిజంలో బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ పట్టా పొందిన శాలిని, వికారాబాద్ జిల్లా తాండూరు ప్రోగ్రెసివ్ హైస్కూల్ (2008-2013)లో అధ్యాపకురాలిగా విద్యార్థులకు బోధించింది. అత్యంత పేదరికంలో ఉన్న ప్రాంతాల్లోని మహిళల జీవితాలను ఉద్ధరించడం, వారి హక్కులను సాధించడం మరియు మెరుగైన భవిష్యత్తు వైపు వారిని నడిపించడంలో ఆమె కీలక పాత్ర పోషించారు. షాలిని జాదవ్ యొక్క ప్రభావవంతమైన సామాజిక సహకారం ఆమె సామాజిక కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. 2015లో ప్రయాణం, షాలినీ జాదవ్, ప్రస్తుతం నేషనల్ వైస్ సిటిజన్ ఫస్ట్ హ్యూమన్ అధ్యక్షుడు హక్కుల సంఘం, అంకితభావంతో ఉంది. ఆమెసానుకూల సమాజం కోసం వాదిస్తారు. పరివర్తన బ్యాచిలర్ తో సామాజిక క్రియాశీలతలో కళలు, షాలిని నిబద్ధత ఆమెను మించినది. విద్యావేత్తగా ఆమె న్యాయం చేసింది. రక్షించడంలో మరియు ప్రోత్స హించడంలోఅణగారిన మహిళల హక్కులుసంఘాలు, వాటిని ప్రేరేపించడంమెరుగైన జీవితాన్ని రూపొందించుకోండని తెలిపారు. మైల్‌స్టోన్స్ ఆఫ్ ఇంపాక్ట్: షాలినీ జాదవ్ యొక్క విశేషమైన విజయాలుఅసాధారణ ప్రయాణంలో అడుగు పెట్టండని, ప్రతి మైలురాయి ఒక లోతైన సమాజంపై ప్రభావాన్ని చూపిస్తుందని సూచించారు. స్పియర్‌హెడింగ్ నుండి న్యాయవాద కార్యక్రమా లుమహిళల హక్కులను కాపాడటంపేద ప్రాంతాలలో, ఆమె అంకితభావం చెరగని దిగా గుర్తుగా మిగిలిపోయింది. కమ్యూనిటీ ఉత్ప్రేరకం: షాలినీ జాదవ్ యొక్క ప్రభావవంతమైన కమ్యూనిటీ-ఆధారిత ప్రాజెక్ట్‌లను ఆవిష్కరిస్తోంది. వెనుకబడిన వారిని ఉద్ధరించే స్పష్టమైన మరియు స్థిరమైన పరిష్కారాలపై దృష్టి సారించింది. మార్పు కోసం వాయిస్: కనికరంలేని న్యాయవాదిగా షాలిని పాత్రను అన్వేషించండి, అట్టడుగున ఉన్న వారి గొంతులను విస్తరింపజేస్తుంది మరియు అవగాహన మరియు చర్య ద్వారా సామాజిక న్యాయం కోసం పోరాడుతుంది. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థినులకు ఆరోగ్యం, ఆడపిల్లల భద్రత తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు. సాధికారత మార్గాలు: విద్య, మద్దతు మరియు న్యాయవాదం ద్వారా ఉజ్వల భవిష్యత్తు కోసం రోడ్‌మ్యాప్‌ను అందించడం, పేద ప్రాంతాల్లోని మహిళలకు సాధికారత కల్పించడంలో శాలిని యొక్క నిబద్ధతను పరిశీలించండి. నేను చేసే ఈ ప్రయాణంలో ఒక్కరు మారిన చాలు అని శాలిని జాదవ్ తెలియజేశారు.



## ఆత్మకూరు(ఎం)కురుమ సంఘం మరియు యూత్ సంఘం క్యాలెండర్ ని ఆవిష్కరించిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కురుమ

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 02 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శుక్రవారం రోజున ఆత్మకూర్ కురుమ సంఘం మరియు మండల యూత్ సంఘమ్ క్యాలెండరు ఆవిష్కరణ కార్యక్రమం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కురుమ చేతుల మీదిగా ఆవిష్కరింప చేయడం జరిగింది. ఆత్మకూర్ కురుమ సంఘం మండల అధ్యక్షులు కోరే బిక్షపతి కురుమ,గ్రామ సంఘమ్ అధ్యక్షులు మజ్జిగ రాంబాబు కురుమ, ఉపాధ్యక్షులు మజ్జిగ మల్లయ్య కురుమ, ప్రధానకార్యదర్శి బండ శివాజీ కురుమ, మల్గా బిరయ్య కురుమ,మజ్జిగ బీరయ్య కురుమ,మజ్జిగ అశోక్ కురుమ,కవిడే మత్స్యగిరి కురుమ,జెట్టా రవి కురుమ,జెట్టా వెంకటేష్ కురుమ,మజ్జిగ నరేష్ కురుమ తదితరులు పాల్గొన్నారు.



## ఐదు సంవత్సరాలు అభివృద్ధి చేసేందుకు అవకాశం ఇచ్చిన ప్రజలు జీవితాంతం రుణపడి ఉంటా... జూకల్ మాజీ సర్పంచ్ కోడూరు నరసమ్మ

వార్త మిర్రర్ శంషాబాద్ఐదు సంవత్సరాలు గ్రామానికి అభివృద్ధి చేసేందుకు అవకాశం ఇచ్చిన ప్రజలకు రుణపడి ఉంటానని జూకల్ మాజీ సర్పంచ్ కోడూరు నరసమ్మ అన్నారు. గురువారం గ్రామపంచాయతీ వార్డు సభ్యులు సభ్యుడు నరేష్ గౌడ్ ఆమెను ఘనంగా సన్మానించారు ఆమె మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు పాటు గ్రామంలో అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు ముఖ్యంగా గ్రామంలో సిసి రోడ్ తో పాటు వైకుంఠధామం వివిధ దేవాలయ నిర్మాణాలు అండర్ డ్రైనేజ్ పాఠశాలలో మౌలిక సదుపాయాలు చేసినట్లు తెలిపారు గ్రామంలో ఐదు సంవత్సరాలలో ప్రజలకు అనేకమైన సౌకర్యాలను కల్పించినట్లు కరోనా సమయంలో కూడా నిరంతరం ప్రజల మధ్యనే ఉండి ప్రజల కోసం పనిచేయడం జరిగిందని ఐదు సంవత్సరాలకు అవకాశం ఇచ్చిన ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో లక్షలాది రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. సమావేశంలో మాజీ ఉపసర్పంచ్ మల్లారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి టిఆర్ఎస్ నాయకులు కోడూరి సత్యం తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వ ఉపాధ్యాయ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాల్ క్యాలెండర్ మరియు టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరించిన పాశం కృష్ణమూర్తి, గొట్టిముక్కల శ్రవణ్ కుమార్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 02 : లయాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వ ఉపాధ్యాయుల అసోసియేషన్ (జిటిఏ)యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో వాల్ క్యాలెండర్ మరియు టేబుల్ క్యాలెండర్ ల ఆవిష్కరణ కార్యక్రమం జిల్లా అధ్యక్షుడు పాశం కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల శ్రవణ్ కుమార్ ల ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగింది.



## కూరెళ్ళ గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని శాలువాలు జ్ఞాపికలతో ఘనంగా సన్మానించిన

### కూరెళ్ళ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖలి

### "గ్రామ అభివృద్ధి కోసం పదవి ఉన్నను లేకున్నను వెన్నంటి ఉంటానని అంటున్న తాజా మాజీ సర్పంచ్ బాషబోయిన ఉప్పలయ్య యాదవ్"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 02 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరేళ్ల గ్రామంలో శుక్రవారం రోజు గ్రామ సర్పంచిగా గత పది సంవత్సరాల నుండి కూరెళ్ళ గ్రామ ప్రజలకు సేవలు అందించి గ్రామ అభివృద్ధికి నిరంతరం సహకారం అందించి తన వంతు బాధ్యతను సక్రమంగా నెరవేర్చినటువంటి గ్రామ అభివృద్ధి ప్రధాత మంచికి మారుపేరు జనహృదయనేత భాష బోయిన ఉప్పలయ్య యాదవ్ పదవి విరమణ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కూరెళ్ళ గ్రామ శాఖ ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఉప్పలయ్య మాట్లాడుతూ నన్ను 10 సంవత్సరాలు సర్పంచిగా ఎన్నుకొని నా మీద ఉంచిన బాధ్యతను సక్రమంగా నెరవేర్చి శు క్రవారం రోజు పదవి విరమణ చేసినప్పటికి కూడా ఈ సర్పంచి పదవి లేకున్నా నా విరమణ అనేది సర్పంచిగా మాత్రమే నిరంతరం అన్నివేళలా సదా కూరెళ్ళ గ్రామాభివృద్ధికి పాటు పడతానని ఎప్పుడైనా మీ వెన్నంటి ఉంటానని భావోద్వేగంతో కూడిన మాటలు అన్నారు. ఇట్టి సమావేశంలో పాలకవర్గాన్ని కూరెళ్ళ బిఆర్ఎస్ పార్టీ శాలువాలు జ్ఞాపికలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల స్వామి, మరియు గ్రామ శాఖ సెక్రెటరీ జనరల్ గడ్డం అశోక్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరెల్ల రమేష్, రైతుబంధు సమితి కోఆర్డినేటర్ కొత్తోజు యశ్వంత్ కుమార్, మండల టిఆర్ఎస్వి నాయకులు నిమ్మన కోటి గణేష్, మండల విద్యార్థి విభాగం కార్యదర్శి కూరేళ్ల మణికుమార్, టిఆర్ఎస్ నాయకులు భాష బోయిన ఐలయ్య, పాండు, సీనియర్ నాయకులు యాద మల్లయ్య, మోత యాది రెడ్డి, మోతే సదానంద రెడ్డి,భాష పోయిన నరేష్, హనుమంతుల కుమార్, భాష బోయిన శంకరయ్య, కొమ్ము సురేష్, నార్కెట్పల్లి నవీన్, ఉప్పల నవీన్, హనుమంతుల సత్తయ్య, పొన్నం మచ్చ గిరి, నర్రాముల నర్సయ్య, మారుపాక ముత్తయ్య, కూరెళ్ళ స్వామి, కొంపల్లి నాగరాజు, బుర్ర జాంగిర్, హనుమంతుల తిరుమలేష్, కూరెళ్ళ రవి , ఉప్పల శ్రీకాంత్, ఉప్పల మహేష్ ,బందెల మనోహర్, కన్నబోయిన శంకరయ్య, ఎరుకల సోమయ్య, దొంతర పోయిన వెంకటయ్య, బూరుగు ఎంకన్న ,నార్కెట్పల్లి మచ్చగిరి, హనుమంతుల రమేశ్, హనుమంతుల సురేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.



## విద్యార్థులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి:ట్రాఫిక్ సిఐ శివశంకర్

వార్త మిర్రర్, మల్కాజ్‌గిరి :జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా

మల్కాజిగిరి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు మల్కాజ్గిరి ట్రాఫిక్ సిఐ కే శివ శంకర్ శుక్రవారం ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మాట్లాడుతూ తాను కూడా చిన్నప్పుడు ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసించానని తెలియజేశారు. విద్యార్థులు తోటి విద్యార్థులతో ఉపాధ్యాయులతో క్రమశిక్షణతో మెలగాలని, ఉపాధ్యాయులు బోధించిన విషయాలను శ్రద్ధగా ఆలకించాలని, కష్టపడి చదువుకోవాలని, ఆటల పోటీలతోపాటు చదువుల్లో కూడా ముందుండాలని తెలిపారు. రోడ్లపై ప్రయాణించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ ,జీబ్రా క్రాసింగ్, ఫుట్ పాత్ ల గురించి వివరించారు. బస్సు ఆగిన తర్వాత మాత్రమే ఎక్కడం, దిగడం చేయాలన్నారు. బస్సుల్లో ప్రయాణించినప్పుడు కిటికీల బయట చేతులను తలను పెట్టవద్దన్నారు. చిన్నపిల్లలను స్కూల్ బస్సు వద్దకు రాకుండా చూసుకోవాలన్నారు. సైకిల్ తొక్కేటప్పుడు కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అతివేగంగా నడపవద్దని తెలియజేశారు. జిగ్ జాగ్ డ్రైవింగ్ ప్రమాదమని చెప్పారు. 18 సంవత్సరాలు నిండాక డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తర్వాత మాత్రమే వాహనాలు నడపాలని సూచించారు. లైసెన్స్ పొందిన తర్వాత ట్రాఫిక్ నియమాలను తప్పక పాటించాలని టూవీలర్ అయితే హెల్మెట్ ధరించాలని, ఫోర్ వీలర్ అయితే సీట్ బెల్ట్ ధరించాలని, ఆపోజిట్ డ్రైవింగ్ చేయవద్దని, డ్రింక్ అండ్ డ్రైవ్ చేయవద్దని, మొబైల్ డ్రైవింగ్ చేయవద్దని, ట్రిపుల్ రైడింగ్ చేయవద్దని, అతివేగంగా వాహనాలు నడపవద్దని తెలిపారు. వాహనాలను మంచి కండిషన్లో ఉంచుకోవాలని చెప్పారు. అలాగే ఆరోగ్యం పట్ల, రోడ్డు ప్రమాదాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రతి ఒక్కరూ చిన్నతనం నుంచే అవగాహన పెంచుకోవాలని సిఐ శివశంకర్ అన్నారు. చివరలో విద్యార్థుల చేత ట్రాఫిక్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ వీరేశం , టీచర్లు ప్రభాకర్, వెంకటరమణ, ఏ ఎస్ఐ రమేశ్ కుమార్, కానిస్టేబుల్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఎస్ఐకి సన్మానం

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 02

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రములోని పోలీస్టేషన్ కు నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎస్సై డి మహేందర్ లాల్ ను భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు నాగెల్లి సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు దంతూరి సత్తయ్య గౌడ్ వలిగొండ గ్రామ ఉపసర్పంచ్ మైసొల్ల మత్స్యగిరి బచ్చు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి మారోజు అనిల్ కుమార్ బీజేవైఎం మండల అధ్యక్షులు రేగూరి అమరేందర్ మండల ఉపాధ్యక్షులు దయ్యాల వెంకటేశం మందుల నాగరాజు వీరాచారి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కులగణన నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

### మత్స్యకారుల సంఘం సోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు మర్రి-భరత్ ముదిరాజ్



నల్గొండ, వార్త మిర్రర్ :

బీసీ కులగణన చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని మత్స్యకారుల సంఘం సోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు మర్రి. భరత్ ముదిరాజ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో, బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం కుల గణన చేపడతామని సీఎం చేసిన ప్రకటనపై మర్రి. భరత్ ముదిరాజ్ హర్షం వ్యక్తం చేశారు. కుల గణనతో బీసీ కులాలు, ఉప కులాలన్నింటికీ ప్రభుత్వ పథకాల్లో సముచిత న్యాయం జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ బడ్జెట్ సమావేశాల్లోనే కుల గణన బిల్లు పెట్టేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుండటంపై మర్రి. భరత్ ముదిరాజ్ ఆనందం వ్యక్తం చేశారు.



## కూరెళ్ళ గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని శాలువాలు జ్ఞాపికలతో ఘనంగా సన్మానించిన కూరెళ్ళ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ టివి చానల్ ఫిబ్రవరి 02 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరేళ్ల గ్రామంలో శుక్రవారం రోజు గ్రామ సర్పంచిగా గత పది సంవత్సరాల నుండి కూరెళ్ళ గ్రామ ప్రజలకు సేవలు అందించి గ్రామ అభివృద్ధికి నిరంతరం సహకారం అందించి తన వంతు బాధ్యతను సక్రమంగా నెరవేర్చినటువంటి గ్రామ అభివృద్ధి ప్రధాత మంచికి మారుపేరు జనహృదయనేత భాష బోయిన ఉప్పలయ్య యాదవ్ పదవి విరమణ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కూరెళ్ళ గ్రామ శాఖ ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఉప్పలయ్య మాట్లాడుతూ నన్ను 10 సంవత్సరాలు సర్పంచిగా ఎన్నుకొని నా మీద ఉంచిన బాధ్యతను సక్రమంగా నెరవేర్చి శు క్రవారం రోజు పదవి విరమణ చేసినప్పటికి కూడా ఈ సర్పంచి పదవి లేకున్నా నా విరమణ అనేది సర్పంచిగా మాత్రమే నిరంతరం అన్నివేళలా సదా కూరెళ్ళ గ్రామాభివృద్ధికి పాటు పడతానని ఎప్పుడైనా మీ వెన్నంటి ఉంటానని భావోద్వేగంతో కూడిన మాటలు అన్నారు. ఇట్టి సమావేశంలో పాలకవర్గాన్ని కూరెళ్ళ బిఆర్ఎస్ పార్టీ శాలువాలు జ్ఞాపికలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల స్వామి, మరియు గ్రామ శాఖ సెక్రెటరీ జనరల్ గడ్డం అశోక్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరెల్ల రమేష్, రైతుబంధు సమితి కోఆర్డినేటర్ కొత్తోజు యశ్వంత్ కుమార్, మండల టిఆర్ఎస్వి నాయకులు నిమ్మన కోటి గణేష్, మండల విద్యార్థి విభాగం కార్యదర్శి కూరేళ్ల మణికుమార్, టిఆర్ఎస్ నాయకులు భాష బోయిన ఐలయ్య, పాండు, సీనియర్ నాయకులు యాద మల్లయ్య, మోత యాది రెడ్డి, మోతే సదానంద రెడ్డి,భాష పోయిన నరేష్, హనుమంతుల కుమార్, భాష బోయిన శంకరయ్య, కొమ్ము సురేష్, నార్కెట్పల్లి నవీన్, ఉప్పల నవీన్, హనుమంతుల సత్తయ్య, పొన్నం మచ్చ గిరి, నర్రాముల నర్సయ్య, మారుపాక ముత్తయ్య, కూరెళ్ళ స్వామి, కొంపల్లి నాగరాజు, బుర్ర జాంగిర్, హనుమంతుల తిరుమలేష్, కూరెళ్ళ రవి , ఉప్పల శ్రీకాంత్, ఉప్పల మహేష్ ,బందెల మనోహర్, కన్నబోయిన శంకరయ్య, ఎరుకల సోమయ్య, దొంతర పోయిన వెంకటయ్య, బూరుగు ఎంకన్న ,నార్కెట్పల్లి మచ్చగిరి, హనుమంతుల రమేశ్, హనుమంతుల సురేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.



## ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేపట్టాలి సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు గోపి

నడిగూడెం, ఫిబ్రవరి,02, వార్త మిర్రర్ ప్రతి రైతు తమ కుటుంబ ఆరోగ్య అవసరాల కోసం ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు గోపి కోరారు. గురువారం మండల పరిధిలోని వల్లాపురంలో సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా నేలలో భూసారం పెరగాలంటే సహజ సిద్ధ పద్ధతులైన జీవామృతం,ఘన జీవామృతం తయారు చేసుకొని ఉపయోగించాలని అన్నారు. దీంతో నేలలో సారం పెరుగుతుందని, పంట రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుందని అన్నారు. అలాగే వరిలో ఆశించే చీడపీడల నివారణ కోసం వేప ఆకుల కషాయం, నీమాస్త్రం,దశ పత్ర కషాయం, వావిలాకు కషాయం,జీవామృతం, తదితర వాటిని తయారు చేసుకొని ఉపయోగించాలన్నారు. ఈ విధంగా ప్రతి రైతు కూడా ఒక అర ఎకరంలో చేపట్టాలన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటను ఆహారంగా తీసుకుంటే ప్రాణాంతక వ్యాధులు రావని అన్నారు. ఈ సహజ సిద్ధ పద్ధతులను పాటించడం వలన రైతులకు పెట్టుబడులు తగ్గుతాయని నాణ్యమైన దిగుబడి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.



## సీసీటీవీ సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 2 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని జాలు కాలువ గోకారం గ్రామాలలో పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో భువనగిరి సీపీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు స్థానిక ఎస్సై ఆయా గ్రామాలలోపర్యటించారు. సైబర్ మోసాలు క్రిమినల్ అదేవిధంగా సిసిటీవీలో వినియోగంపై ప్రజలకు అవగాహనను కల్పించే కార్యక్రమంనిర్వహించారు. ఇటీవల జరుగుతున్న సైబర్ నేరాలు ఆన్లైన్లో ఆటలు ఆడి డబ్బులు పోగొట్టుకోవడం,సీసీ కెమెరాల వినియోగం అవి ఏర్పాటు చేసుకోవడం కలిగే ఉపయోగాల గురించి గ్రామ ప్రజలకు వివరించారు,అపరిచిత వ్యక్తులు ఎవరైనా గ్రామాలలో సంచరిస్తే వెంటనే 100 నెంబర్ కు కాల్ చేసి సమాచారం అందించాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఎస్సై డి మహేందర్ లాల్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ లో పేదరికంలో యూనివర్సిటీలు

## విధ్వంసం ఐన విద్య వ్యవస్థ- త్వరలో సీఎం గారితో రివ్యూ మీటింగ్

సమస్యల పరిష్కారం లో ఈ ప్రభుత్వం బాధ్యతగా ఉంది..... ప్రొఫెసర్ కోదండరాం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 2.... తెలంగాణ లో ఉన్నత విద్య- యూనివర్సిటీల సమస్యలు మరియు పరిష్కారాలు అనే అంశంపై తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓయు లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ప్రొ.. కోదండరాం మాట్లాడుతూ అభివృద్ధి చేయాల్సి యూనివర్సిటీలు పేదరికంలో ఉన్నాయి, త్వరలో సీఎం గారితో రివ్యూ మీటింగ్ - సమస్యల పరిష్కారం లో ఈ ప్రభుత్వం బాధ్యతగా ఉందన్నారు.తెలంగాణ అల్ యూనివర్సిటీస్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొ..గడ్డం మల్లేశం మాట్లాడుతూ విధ్వంసం అయిన తెలంగాణ విద్యా వ్యవస్థ - ఆవేదన తో కూడిన బోధన జరుగుతుందన్నారు. విచ్ఛిన్నం అవుతున్న విద్యార్థుల భవిష్యత్తు కోసం అన్ని తెలంగాణ యూనివర్సిటీస్ కి ఒకే రకమైన రూల్స్ ఉండాలని చెప్పారు. ప్రొ. శ్రీనివాస్ మాట్లాడుతూ...జీవోలు చదువుకోని ఆకలింపు చేసుకొని అర్థం చేసుకునే విధంగా పరిపాలన విభాగలు పని చేయాలన్నారు. ఈ సందర్భంగా ప్రొ. శ్రీనివాస్ మాట్లాడుతూ అంతకు ముందు ఉన్న ప్రభుత్వాలు చేసిన విధంగా ప్రస్తుత ప్రభుత్వం చేయవద్దు అని, విద్యార్థి టీచర్ నిష్పత్తి యూజీసీ ప్రకారం ఉండేలా చూడాలి అంటే టీచర్స్ రిక్యూర్మెంట్ జరగాలి ఆలా జరిగినపుడే యూజీసీ కేంద్ర నిధులు పొందావచ్చు అన్నారు. అలాగే ప్రొఫెసర్ల వయసు కూడా 65 వరకు పెంచాలి, హెల్త్ కార్డు సిస్టం కూడా, కాంటాక్ట్ పాస్ట్ సర్వీస్ పునరిద్ధాంచాలని కోరారు.. కొత్త కోర్సులను ఇష్టం వచ్చినట్టు చేస్తున్నారు దీని వాళ్ళ విద్య వ్యవస్థ నాశనం అవుతుందని, రిటైర్డ్ ఐన ప్రొఫెసర్ లకు పోటీ పరీక్షల ప్రశ్న పత్రాలను తయారు చేయడం కూడా ఆలోచన చేయాలి రిటైర్డ్ ఐన ప్రొఫెసర్ లకు బాధ్యత ఉండదు అని తెలిపారు. పాలసీ ఆఫ్ రిటైర్మెంట్ కూడా రూల్స్ కి విరుద్ధంగా ఉంది అని, ఓ పి ఎఎస్,ఐపీఎస్ విధానాలు కూడా ఘోరంగా ఉన్నాయన్నారు.శాతవాహన యూనివర్సిటీ - పొలిటికల్ ఇన్వాల్మెంట్ లేకుండా చూడాలని, వీసీలు సైతం ఎమ్మెల్యేలు, ఎంపీ లను కలవాల్సిన పరిస్థితి మారాలని ప్రొఫెసర్లు సూచించారు.అంబేద్కర్ యూనివర్సిటీ - అంతకు ముందు చదివిన విద్యార్థులు నెక్స్ట్ నుండి కోర్సులు విలువ లేదు అనటం కరెక్టే కాదు అలాగే డిపార్ట్మెంట్లో కూడా ఫాకల్టీ లేరని తెలిపారు.తెలుగు యూనివర్సిటీ - భాష కలలు పైన ఆధారపడిన యూనివర్సిటీ లో చదివే విద్యార్థులు పేద గ్రామీణ విద్యార్థులును కాపాడలేక పోతున్నాం నిధులులేవు అని, ప్రొఫెసర్ లు 84 నుండి 9 కి పడిపోయారు పరిస్థితి చాలా ఘోరం గా ఉంది అని పేర్కొన్నారు.ఐఐటీ బాసర - రెగ్యులర్ వీసీ మాకు లేరు, మాకు సపరేట్ యాక్ట్ ఉంది దాన్ని కూడా చూడాలి ఒక నెలకు 60 కోట్లు అవుతుంది. అలాగే ఇద్దరు ఈసీ లు మాత్రమే ఉన్నారు, సర్వీస్ రిజిస్టర్ కూడా అప్డేట్ కావడం లేదు, రెగ్యులర్ ఎంప్లాయిస్ కావాలి. రిసర్చ్ కోసం పీహెచ్డీ కోర్సులు కూడా ప్రారంభం కావాల్సిన అవసరం ఉందన్నారు. 10000 రూరల్ విద్యార్థులు ఐఐటి వైపు చూస్తున్నారు అని పేర్కొన్నారు.కోఠి ఉమెన్స్ యూనివర్సిటీ నుండి - నిధులు లేక హాస్టల్ లేవు, రెగ్యులర్ ఫాకల్టీ లేక సిలబస్ పూర్తి



చేయలేకపోతున్నాం, సపరేట్ బడ్జెట్ లేకపోవడం వల్ల చాలా ఇబ్బందిగా ఉందన్నారు.అన్ని యూనివర్సిటీల నుండి పూర్తి సమాచారం తో సమావేశ చైర్మన్ , టి ఏ యు టి ఏ రాష్ట్ర అధ్యక్షులు ప్రో మల్లేశం మాట్లాడుతూ... కేవలం 24 శాతం మంది టీచర్స్ తో విధ్వంసం ఐన విద్య వ్యవస్థ తో తెలంగాణ విద్య వ్యవస్థ నడుస్తుంది 76 శాత మే ఉందని, రెగ్యులర్ రిక్యూర్మెంట్ లేదు, బడ్జెట్ ఇయర్ బై ఇయర్ తగ్గుతు వస్తుంది అంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవాలి, అలాగే హెల్త్ కార్డ్స్ విద్యార్థులకు టీచర్స్ లేవు వాటి పెట్టాలి, అందరం యూజీసీ కింద పనిచేసిన రూల్స్ ఎందుకు మార్తున్నాయి వాటిని పరిష్కారం చేయాలి. బ్యాక్ లాగ్ పోస్టులు కూడా రిక్యూర్మెంట్ యూనివర్సిటీ చేయాలి కానీ గవర్నమెంట్ పర్మిషన్ లేదు అని ఆపడం సమంజసం కాదు అని పార్కొన్నారు. ఉస్మానియా లో సిపిఎస్,ఓపిఎస్ తొందరలో ఇంప్లిమెంట్ చేయాలన్నారు.ముఖ్య అతి ప్రొ. కోదండరాం మాట్లాడుతూ...యూనివర్సిటీలలో చాలా సమస్యలు ఉన్నాయి, నిధులు లేకుండా ఫాకల్టీ లేకుండా విద్య వ్యవస్థ పనిచేయదన్నారు. గత ప్రభుత్వాలు చాలా ఘోరం చేసాయి యూనివర్సిటీ స్వయం ప్రతిపత్తి విలువ వారికీ తెలియదు దాన్ని పునరుద్దరణ జరగాలి. మొదటిగా ఖాళీలను పూరించాలి, సర్వీస్ మ్యాటర్, నిధుల విషయం లో కుడా పరిష్కారం దిశలో వెళదాం, అలాగే సీఎంతో మాట్లాడు టానని పేర్కొన్నారు. తొందరలో రివ్యూ మీటింగ్ అరెంజ్ చేస్తా అని మాట ఇచ్చారు. ప్రభుత్వం వినడానికి సిద్ధంగా ఉందన్నారు. ప్రభుత్వం త్వరలో రిక్రూట్ మెంట్ కూడా చేసే ఆలోచనలో ఉందన్నారు. మనం అందర%శీ% ఐఖ్యతతో ఉంటేనే వీటిని పరిస్కారం చేయగలుగుతామని చెప్పారు. ఈ సమావేశంలో తెలంగాణలోని 11 రాష్ట్ర విశ్వవిద్యాలయాలకు చెందిన అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ పి. రజనీకాంత్, డా.చంద్రు నాయక్, ప్రొ.రెడ్డి శ్యామల,డా. శిరీష,ప్రొ. సైదా నాయక్, ప్రొ.మాధవి కుమారి, ప్రొ.రూప్ సింగ్ నాయక్,ప్రొ. చిన్న సైదులు, డా. సబీనా హెరాల్డ్ , డా .మాధురి, ప్రొఫెసర్ సరస్వతమ్మ , ప్రొ. శైలజ, ప్రొ. .మోహన్ రావు,డా. రాకేష్, డా. రంజిత్, డా .సుజయ్ సర్కార్,డాక్టర్ ఎన్. నర్సింలు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీ కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించిన గ్రామ ప్రత్యేకాధికారి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 02యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం )మండలం తిమ్మాపురం గ్రామ పంచాయతీలో శుక్రవారం రోజున సర్పంచుల పదవికాలం ముగిసినందున ఎన్నికలు నిర్వహించేవరకు ప్రత్యేక అధికారి పాలనకు ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేసి తనదైన శైలిలో సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో పాలనను గాడిలో పెట్టేందుకు గ్రామాల్లో ప్రత్యేక అధికారులను నియమించింది. శుక్రవారం రోజున గ్రామ పంచాయతీ నందు పదవి బాధ్యతలు స్వీకరించిన ఐబీ డిఈఈ ఎం సునీల్ ప్రసాద్. అనంతరం గ్రామ పరిపాలనకు సంబంధించిన రిజిస్టర్లను, సిబ్బంది హాజరు రిజిస్టరును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వి రమేష్, ఉపాధి హామీ ఏఫ్ఏ ఎన్ రవిందర్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్ కొమిరెల్లి రాంరెడ్డి, తోల్పునూరి అంజయ్య గౌడ్, గ్రామ పంచాయతీ సిబ్బంది కోల మల్లయ్య గౌడ్, కోల మచ్చగిరి గౌడ్, దేవరాజు రాజశేఖర్, వేముల రాములమ్మ, బట్టు బిక్షపతి పాల్గొన్నారు.





## కొరటికల్ గ్రామంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం 2019-2024 పదవి విరమణ మరియు వీడ్కోలు సమావేశం

## "గ్రామ ప్రజల నుద్దేశించి పదవి ఉన్నను లేకున్నను ఎల్లవేళలా అందుబాటులో ఉంటా సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 02 :యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం కొరటికల్ గ్రామంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం 2019-2024 పదవి విరమణ మరియు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ మాట్లాడుతూ కొరటికల్ గ్రామ సర్పంచ్ గా నాకు 5 సంవత్సరాల పాటు అవకాశం కల్పించిన నా గ్రామ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని చెప్పారు. అదేవిధంగా గ్రామ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేందర్ ఆద్వర్యంలో పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. మరియు అదేవిధంగా గ్రామ మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు అందరూ పాలకవర్గాన్ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండా మంగమ్మ శ్రీశైలం గౌడ్,ఉప సర్పంచ్ చిరబోయిన స్వామి యాదవ్, వార్డు సభ్యులు పాల్గొన్న పాలక వర్గం సభ్యులు వలమాల వాణి, మామిడి విజయ, శ్రీరాముల భాగ్యలక్ష్మి, శివరాత్రి అశోక్, నోముల శ్రీనివాస్ రెడ్డి, చుంచు చంద్రయ్య,కో ఆప్షన్ సభ్యులు పెద్దిరెడ్డి నారాయణ రెడ్డి, కుమ్మరికుంట్ల గణేష్, బుర్ర లక్ష్మి, మాజీ సర్పంచ్ లు పెండెం లక్ష్మీనారాయణ, పెండెం పురుషోత్తం, జోగు దేవయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు కంధటి అనంత రెడ్డి,కట్టెకోల హన్మంతు, మాజీ ఉప సర్పంచ్ కట్టేకోల చిన యాదయ్య గౌడ్,ఎలిమినేటి ఫౌండేషన్ చైర్మన్ ఎలిమినేటి మహేష్,మామిడి నర్సిరెడ్డి, దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ దారం ఆంజనేయులు గుప్తా, కురుమ సంఘం అధ్యక్షులు చిన్నం యాదగిరి, ఖమ్మం పాటి వెంకటయ్య, నరుకుడుబిందెల సైదులు, నాగుల ఏడుకొండల్ రావు, మహేశ్వరం మధుసూదన్, శ్రీరాముల క్రిష్ణహరి,పన్నాల ఎల్లారెడ్డి, చామకూర నారాయణ, బెజ్జరబోయిన లక్ష్మణ్, నరుకుడుబిందెల అంజయ్య, ఖమ్మం పాటి స్వామి గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ దంతూరి సమలత, ఏఎన్ఎం ఎల్లమ్మ, ఆశా కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## త్రిపుర గవర్నర్ గా బాధ్యతలు స్వీకరించిన నల్లు ఇంద్రసేనారెడ్డి ని ఓయూలో ఘన సన్మానం చేయాలని ఏఏ ఓయు నిర్ణయం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 2.. ఇటీవల త్రిపుర గవర్నర్ గా బాధ్యతలు స్వీకరించిన ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ విద్యార్థి నల్లు ఇంద్రసేనారెడ్డిని ఘనంగా సన్మానించాలని ఓయూ పూర్వ విద్యార్థుల సంఘం (ఏఏఓయూ), ఉస్మానియా ఫౌండేషన్ సంయుక్తంగా నిర్ణయించాయి. ఈ నెల 4వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు పీజీఆర్ఆర్స్డీఈ ఆడిటోరియంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఓయూ గెస్ట్ హౌస్ లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏఏఓయూ ఉపాధ్యక్షులు శ్యాంమోహన్, ప్రొఫెసర్ రమేష్ రెడ్డి, ప్రొఫెసర్ మనోహర్ రావు, ఉస్మానియా ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ డి. విజయ్ కుమార్ మాట్లాడుతూ కార్యక్రమ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీజీ పూర్వ విద్యార్థుల సంఘం సలహాదారు అయిన ఇంద్రసేనారెడ్డి గవర్నర్ గా నియమితులవడం ఓయూకే గర్వకారణమని అన్నారు. ఆయన విద్యార్థి దశ నుంచే రాజకీయాల పట్ల స్పష్టమైన అవగాహన ఏర్పరుచుకున్నారని చెప్పారు. ఆయన అంకితభావం, నాయకత్వ లక్షణాలు భవిష్యత్తు తరాలకు ఆచరణీయమన్నారు. సమాజానికి నాయకత్వం అందించే ఎంతో మంది నాయకులను ఓయూ అందించిందని గుర్తు చేశారు. పూర్వ విద్యార్థుల కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ఓయూతో తనకున్న అనుబంధాన్ని చాటుకున్నారని వివరించారు. సన్మాన కార్యక్రమానికి విద్యార్థులు, పూర్వ విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు..



## బిసి కుల గణన చేపట్టడం హర్షనీయం

మందమర్రి ఫిబ్రవరి 2: వార్త మిర్రర్ ప్రతినిధి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్రంలో త్వరలో బిసి కుల గణన చేపడుతామని ప్రకటించడం ఎంతో హర్షినియమని బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు కొండిల్ల శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వెంటనే బిసి కుల గణన ప్రక్రియకై త్వరగా అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి,బిల్లు ఆమోదించాలని కోరారు. అదేవిధంగా చట్టసభలో బిసి రిజర్వేషన్లు, మహిళా బిల్లులో బిసి మహిళలకు సబ్ కోటా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధనకై ఫిబ్రవరి 8,9 లలో సంఘం ఆధ్వర్యంలో ఢిల్లీలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శి తరిగొప్పుల రవి రాజా, వర్కింగ్ ప్రెసిడెంట్ సకినాల శంకర్, యువజన అధ్యక్షుడు మూడారపు శేఖర్, ముఖ్య సలహాదారుడు బేర వేణుగోపాల్, కార్యదర్శులు దేవరపల్లి ప్రభాకర్, పోలు సంపత్, మీడియా ఇంచార్జ్ ఎండి హుస్సేన్, మహారాజ్ సంపత్, నాయకులు బొలిశెట్టి రాజన్న, యోగానంద రావు,వెంకటేష్, యాదగిరి లు పాల్గొన్నారు.






## ప్రమాదాల నివారణకై రోడ్డు భద్రత వారోత్సవాలు

మందమర్రి ఫిబ్రవరి 2: వార్త మిర్రర్ ఈరోడ్డు ప్రమాదాల నివారణకు, ప్రజల శ్రేయస్సు కోరి వారం రోజులు నిర్వహించాల్సిన రోడ్డు భద్రత వారోత్సవాలను నెలరోజులు నిర్వహిస్తూ, డ్రైవర్లకు, ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని మంచిర్యాల అసిస్టెంట్ వెహికల్ మోటర్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ తెలిపారు.రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని టిఎస్ఆర్టీసి బస్టాండ్ లోని ఆటో స్టాండ్ లో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు.పబ్లిక్ ట్రాన్స్ పోర్టు వాహనాలు నడిపే డ్రైవర్లు ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చడంతో పాటు, వారు సైతం ఇంటికి సురక్షితంగా చేరుకోవాలని సూచించారు. అదేవిధంగా మితిమీరిన వేగం ప్రమాదాలకు దారితీస్తుందని,మద్యం సేవించి వాహనాలు నడపవద్దని,డ్రైవింగ్ లైసెన్స్,వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలను ఎప్పుడు కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఏ సిబ్బంది లక్ష్మణ్ ఎస్ నరేష్ లు పాల్గొన్నారు.

## ఘనంగా 18వ మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆవిర్భావ వేడుకలు

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఫిబ్రవరి 2

మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 18వ ఆవిర్భావ దినోత్సవం శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ఉపాధిహామీ ఉద్యోగుల జెఏసి చైర్మన్ కందుకూరి నాగభూషణం ఆద్వర్యంలో వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ శంశాంక, అదనపు జిల్లా కలెక్టర్ ప్రతీమా సింగ్, అడిషనల్ పిడి నీరజ లు పాల్గొన్నారు. వేడుకలకు విచ్చేసిన అతిథులకు ఉపాధి హామీ ఉద్యోగుల ఐక్య కార్యచరణ కమిటీ ఛైర్మన్ కందుకూరి నాగభూషణం పుష్ప గుచ్చాలతో స్వాగతం పలికారు. అనతరం కలెక్టర్ శంశాంక, అదనపు కలెక్టర్ ప్రతీమా సింగ్ లు, ఉద్యోగులతో కలిసి కేక్ కట్ చేయడం జరిగింది.అనంతరం కలెక్టర్ శంశాంక మాట్లాడుతూ ఉపాధి ఉద్యోగులు అంకితభావంతో పని చేసి ప్రజలకు పని కల్పించాలని అధికారులకు, ఉద్యోగులకు సూచించారు. గ్రామాల్లో ప్రతి కుటుంభానికి 100 రోజుల పని కలిపించడంతోపాటు, నీటి నిలువ చేసే పనులకు ప్రధాన్యతను ఇస్తూ, భూగర్భ జలాలు పెంపొందిచాలని ఉద్యోగులకు సూచించారు. ఈ ఆవిర్భావ వేడుకల్లో ఉపాధి హామీ ఉద్యోగుల ఐక్య కార్యచరణ కమిటీ ఛైర్మన్ కందుకూరి నాగభూషనం, ప్రధాన కార్యదర్శి తిరుపతచారీ, ఏవో శారద, సుపరిటెండెంట్ ప్రసాద్, హెచ్ ఆర్ మేనేజర్ సంపత్, ఉద్యోగ సంఘ నాయకులు శివ శంకర్, వెంకట్, సంధ్య తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.




## ఎరువుల దుకాణాలలో తనిఖీలు

### నిబంధనల అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

### దేవరకొండ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకురాలు శ్రీలక్ష్మి

చింతపల్లి, వార్తమిర్రర్ ఫిబ్రవరి 2 ఎరువుల దుకాణాల విక్రయదారులు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని, శుక్రవారం చింతపల్లి మండల వ్యవసాయ అధికారి పి శ్రావణ కుమారి తో కలిసి, దేవరకొండ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకురాలు శ్రీలక్ష్మి చింతపల్లి మండలంలోని పలుఎరువుల దుకాణాలను శుక్రవారం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా దేవరకొండ ఏ డి ఏ శ్రీ లక్ష్మీ మాట్లాడుతూ రైతులకు ఎరువులు సకాలంలో అందుబాటులో ఉంచాలని అలాగే పురుగుమందులను ఎరువులను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని, ఎమ్మార్పీ కి మించి అధిక ధరలు వసూలు చేస్తే దుకాణదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని, దుకాణాలను సైతం సీజ్ చేస్తామని హెచ్చరించారు.ఎరువుల అమ్మకపు వివరాలను రికార్డుల్లో ప్రతిరోజు పొందుపరచాలని సూచించడం జరిగింది. అలాగే రైతులను ఉద్దేశించి యాసంగిలో వేసిన పంటల వివరాలను సర్వేనెంబర్ వారీగా వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని రైతు సోదరులకు సూచించడం జరిగింది.

## బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టభద్రుల ఓటర్ల నమోదు కొరకు ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆలేరు తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 02 : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని బి.ఆర్.ఎస్ పార్టీ కార్యలయంలో పట్టభద్రుల ఓటర్ నమోదు కోరుకు ఏర్పాటుచేసిన సన్నహాక సమావేశంలో ముఖ్య అతిథిగా ఆలేరు నియోజకవర్గ తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డితో కలిసి పాల్గొన్న బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ సుదగాని హరిశంకర్ గౌడ్ . ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి , ఆలేరు పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్ , మూటకొండూర్ మండల అధ్యక్షులు బొట్ల యాదగిరి , పాపట్ల నరహరి మరియు వివిధ మండలాల విద్యార్థి, యువజన విభాగాల నాయకులు, సోషల్ మీడియా నాయకులు తదితరలు పాల్గొన్నారు.





## పడమటి పల్లి ఘనంగా గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుల ఆత్మీయ సన్మానం

దేవరకొండ ఫిబ్రవరి 02 వార్త మిర్రర్:::పడమటి పల్లి సిపిఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుల పదవి విరమణ సందర్భంగా ఘనంగా ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నర్సింహారెడ్డి గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులను సన్మానించారు.అనంతరం వారు మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమం సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి పల్లా రంగారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కిన్నెర యాదయ్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి మైనుద్దీన్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మొలమల ఆంజనేయులు ఎంపీటీసీ పల్లె పర్వతాలు ఉప సర్పంచ్ గందె వెంకటేష్ వార్డు సభ్యులు ముత్తని శ్యామలమ్మ కాటం అంజమ్మ బొడ్డుపల్లి లక్ష్మి దాసరి వెంకటమ్మ పల్లె పుష్పలత పల్లె స్రవంతి సిపిఐ గ్రామ శాఖ సహాయ కార్యదర్శి కాటం గోవర్ధన్ మాజీ సర్పంచులు కడారి రాములు పాత్లవత్ ధర్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లా భూపతిరెడ్డి ముత్తని రవీందర్ రెడ్డి దాసరి వెంకటయ్య పల్లె పెద్ద యాదయ్య సిపిఐ నాయకులు జక్క మాధవరెడ్డి మాధవరం జగన్ మోహన్ రావు శ్రీపతి భూపాల్ రెడ్డి పల్లె లాలమ్మ ఉడుత జంగయ్య కడారి వెంకటయ్య పల్లె కృష్ణయ్య బొడ్డుపల్లి అర్జున్ ముడి రాజు దాసరి రమేష్ పల్లె ప్రేమ్ కుమార్ తదితరులు ఉన్నారు...



## ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వసతి కల్పించాలి

### ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్

పీ.ఏ.పల్లి ఫిబ్రవరి 02 వార్త మిర్రర్ ::భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో, ఆదర్శ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ ఇంటర్మీడియట్ విద్యాసంస్థల్లో మధ్యాహ్న భోజనం పెట్టకపోవడం వలన విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని ఉదయం ఇంటి దగ్గర తిని తినక కళాశాలలకు వచ్చి మధ్యాహ్నం కూడా కడుపుని మాడబెట్టుకోని విద్యను అభ్యసించాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. అదేవిదంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు విడుదల చేయాలని నల్లగొండ జిల్లా మరియు రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్ లో వుండే ఎస్సీ,ఎస్టీ సంక్షేమ వసతి గృహాల్లో వుంటు చదువుకుంటున్న పేద, మధ్యతరగతి విద్యార్థులకు ప్రభుత్వం గత సంవత్సరం మార్చి నుంచి విద్యా సంవత్సరం 2023బి2024 జనవరి వరకు ఒక్క పైసా కూడా విడుదల చేయకుండా వుండడం వల్ల సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు సరైన పౌష్టికాహారం అందడం లేదు.కారణం ప్రభుత్వం మెస్ చార్జీలు విడుదల చేయకపోవడం మరో రెండు నెలల్లో ఇంటర్, పరీక్షలు,పదోతరగతి విద్యార్థుల పరీక్షలు జరగబోతున్నాయి.విద్యార్థులందరు ఆరోగ్యం వుండాలంటే అందరికీ నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి.వసతి గృహాలహెచ్ డబ్ల్యూ ఓ లు సైతం గత సంవత్సరం నుండి అప్పులు తెచ్చి వసతి గృహాలు నడుపుతున్నారు.చివరికి వారి భార్య మెడలో ఉన్న బంగారం మొత్తం తాకట్టు పెట్టిన హాస్టల్ నడిపే పరిస్థితిలో లేరు చివరికి హెచ్ డబ్ల్యు ఓ లు సైతం రోడ్డు మీద.పడే అవకాశం ఉంది.కావున తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పేద మధ్యతరగతి విద్యార్థుల పక్షాన ఆలోచించి తక్షణమే బకాయిలో వున్నా సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు విడుదల చేయాలని మరియు గత ప్రభుత్వం పెంచుతామని చెప్పిన సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ కాస్మెటిక్స్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి గత సంవత్సరం బకాయి లో వున్నా మెస్ చార్జీలు స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చెయ్యాలని అన్నారు . ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షులు రమావత్ లక్ష్మణ్ పీఏపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు బుషరాజు రాము,దున్న రవి, ఈస్రం అనిల్,ఓ. అనిల్, నారాయణదాసు మహేష్, అర్జున్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు..



## భారత రాజ్యాంగ హక్కులు ప్రతి పౌరుడు తెలుసుకోవాలి

### రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ బుర్రి వెంకన్న

పి.ఏ పల్లి మండల కేంద్రము లో శుక్రవారం నాడు మండల ఎమ్మార్వో ను వమర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించిన ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్. అనంతరం మండల తాసిల్దార్ శ్రీనివాసులు,ఆర్. ఐ.క్రాంతి చేతులమీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.అనంతరం మండల వ్యాప్తంగా పౌర హక్కుల దినాన్ని నిర్వహించి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి తారతమ్యాన్ని పారదోలడం కోసం సమావేశాలు నిర్వహించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లగొండ ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ దళిత రత్న బుర్రి వెంకన్న పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం, భారత రాజ్యాంగ హక్కులను ప్రతి పౌరుడికి స్వేచ్ఛగా అందే విధంగా సామాజిక చట్టబద్ధమైన పోరాటానికి శ్రీకారం చుట్టడం కోసం గ్రామాలకు మండలాలకు జిల్లా స్థాయిలో ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ సంఘాన్ని విస్తృతం చేయడం కోసం యువతి, యువతకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ధర్మాపురం శ్రీను ఆడెపు సతీష్ మండల సభ్యులు జిల్లా రాములు రవణంపల్లి వెంకటయ్య ఎర్ర రవి ఆడెపు భరత్ పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

మందమర్రి ఫిబ్రవరి 2: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఏరియాలోని భూనిర్వాసితులు, సింగరేణి ఉద్యోగులు, మాజీ ఉద్యోగుల పిల్లలకు, వారి భార్యలకు డిప్లమా కంప్యూటర్ అప్లికేషన్స్ (డిసిఏ), స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సులకు ఆసక్తిగల అభ్యర్థుల నుండి దరఖాస్తు కోరడం జరుగుతుందని ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, సోమగూడెం, మందమర్రి, రామకృష్ణాపూర్, చుట్టుపక్కల గ్రామాల మహిళలకు ఉచితంగా శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.డిసిఏ (కంప్యూటర్స్) శిక్షణ తరగతులు పట్టణ మార్కెట్ ప్రాంతంలోని మాయ కంప్యూటర్స్ లో నిర్వహించగా,స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలోని యోగా హాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకోదలచిన అభ్యర్థులు ఫిబ్రవరి 3 నుండి 7 లోపు వారి ఎస్ఎస్సి మెమో, ఆధార్ కార్డ్,రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, తండ్రి లేదా భర్త సింగరేణి ఉద్యోగి అయినట్లయితే వారి ఐడెంటిటీ కార్డు లేదా జీతం చిట్టి తదితర జిరాక్స్ లతో ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని పర్సనల్ విభాగం, సింగరేణి సేవా సమితి విభాగంలో దరఖాస్తు అందజేయాల్సిందిగా సూచించారు.




## మండల పరిషత్ లో ప్రత్యేక అధికారులు కార్యదర్శులతో సమీక్ష సమావేశం

వార్తమిర్రర్,ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఫిబ్రవరి 2 మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం నాడు ఎంపిపి. కృపేష్ అధ్యక్షతన మండలంలోని 14 గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, కార్యదర్శులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో గ్రామాల్లో చేపట్టవలసినటువంటి పనులపై దిశా నిర్దేశం చేశారు. ఈకార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శ్రీమతి వెంకటమ్మ, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.



## సింగరేణి ప్రగతి కోసం అంకితభావంతో పనిచేయాలి

### కేకే 5 గని మేనేజర్ భూశంకరయ్య

### యాక్టింగ్ పదోన్నతి పత్రాలు అందజేత

మందమర్రి ఫిబ్రవరి 2: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణి ప్రగతి కొరకు అధిక ఉత్పత్తే లక్ష్యంగా ప్రతి ఒక్క ఉద్యోగి అంకితభావంతో పనిచేయాలని సింగరేణి ఏరియా కేకే 5 గని మేనేజర్ భూ శంకరయ్య తెలిపారు. శుక్రవారం గనిలో పనిచేస్తున్న 94 మందికి జనరల్ మజ్దూర్ లతో పాటు 8 మందికి ట్రామర్లుగా, ఇద్దరికి కోల్ కట్టర్, ముగ్గురికి హాలర్ ఆపరేటర్లు, ఒకరికి మేషన్, ఒకరికి టబ్ రిపేర్ మేస్త్రి లుగా పదోన్నతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణిలో వివిధ విధుల్లో పనిచేస్తూ, ప్రతిరోజు యాక్టింగ్ లు నమోదు చేసుకునే ప్రతి ఉద్యోగికి యాక్టింగ్ ల ప్రాతిపదికన యాజమాన్యం పదోన్నతి కల్పిస్తుందని తెలిపారు. ఏ సంస్థలో లేని విధంగా సింగరేణిలో మంచి వేతనాలను ఉద్యోగులు పొందుతున్నారన్నారు.విద్యార్హతలు ఉన్నవారు కొంచెం కష్టపడి పని చేస్తే ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశాలు సింగరేణిలో అధికంగా ఉన్నాయని తెలిపారు. గతంలో పదోన్నతులు లభించాలంటే 10 సంవత్సరాల పైగా సమయం పట్టేదని, ప్రస్తుతం ఒకే సంవత్సరంలో 190మస్టర్లు పూర్తి చేస్తే పదోన్నతి లభిస్తుందన్నారు. కార్మికులు ప్రధానంగా ప్రతిరోజు విధిగా రక్షణ సూత్రాలు పాటిస్తూ, పనిచేయడం వలన ఎలాంటి ప్రమాదాలు జరగవని తెలిపారు. ప్రమాద రహిత ఉత్పత్తికి యాజమాన్యం ప్రాధాన్యత ఇస్తుందని,అధికారులు, ఉద్యోగులు అనే తేడా లేకుండా అందరూ రక్షణ సూత్రాలు పాటిస్తూ, క్రమశిక్షణతో పని చేస్తే, ప్రమాదాలు లేని సంస్థగా సింగరేణి నిలుస్తూ, ఇతర సంస్థలకు ఆదర్శప్రాయం అవుతుందన్నారు. రక్షణే ప్రథమం, రక్షణే ఎల్లప్పుడూ అనే నినాదాన్ని ఎవరు విస్మరించవద్దని తెలిపారు.కేకే 5గని జనవరి నెలలో 108శాతం ఉత్పత్తిని సాధించిందని,దీనికి సహకరించిన ఉద్యోగులను, అధికారులను ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అధిక సంవత్సరం గనికి నిర్దేశించిన రెండు లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని, అనుకున్న సమయాన్ని కన్నా ముందుగానే నిర్దేశించిన లక్ష్యం కన్నా అదనపు ఉత్పత్తిని సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ,గని రక్షణాధికారి రమేష్,డిప్యూటీ మేనేజర్ జశ్వంత్, సంక్షేమ అధికారి మాస్కుల కార్తీక్,ఏఐటీయూసి గని ఫిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శి కంది శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



## గుత్తా సుఖేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను చిట్యాలలో శుక్రవారం ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ కనకదుర్గ ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, బీఆర్ఎస్ నాయకుడు గుత్తా అమిత్ రెడ్డి తో కలిసి బర్త్ డే కేక్ ను కట్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. గుత్తా యువసేనా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిట్యాల ఏఎంసీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధానకార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, చిట్యాల పట్టణ పార్టీ అధ్యక్షుడు పోన్నం లక్ష్మయ్యగౌడ్, నాయకులు కర్నాటి ఉప్పల్ రెడ్డి. రాచకొండ క్రిష్టయ్య, పల్లపు బుద్ధుడు, తేరటుపల్లి హన్మంతు, శీలా సత్యనారాయణ, రంగా వెంకన్న, మర్ల రాంరెడ్డి, దాసరి నరసింహ, కలగుంట్ల రవి, పోలేపల్లి సత్యనారాయణ, కుక్కల బిక్షం. చిన్నపాక నాగరాజు పాల్గొన్నారు.



## సింగరేణి అభివృద్ధికై సహకరించాలి

### ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ

మందమర్రి ఫిబ్రవరి 2: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణి యాజమాన్యం నిర్దేశించిన లక్ష్యసాధన కోసం రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధిస్తున్న కార్మికులకు ప్రత్యేక ధన్యవాదాలని,ఇదే స్ఫూర్తితో కార్మికులంతా సింగరేణి అభివృద్ధికై సహకరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసి) బ్రాంచ్ కార్యదర్శి,కార్పొరేట్ చర్చల కమిటీ సభ్యుడు శైలేంద్ర సత్యనారాయణ కోరారు.ఏరియాలోని కేకే 5 గనిలో పదోన్నతి పొందిన కార్మికులకు పదోన్నతి పత్రాలు అందజేయు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ముందుగా పదోన్నతి పొందిన కార్మికులు శుభాకాంక్షలు తెలిపారు.సింగరేణిలో ఉద్యోగం దొరకడం అదృష్టంగా భావించాలని, కొంతమంది కార్మికులు చాలా రోజుల నుండి విధులకు రావడంలేదని, అలాంటి కార్మికుల విధానాల వలన వారు, వారి కుటుంబ సభ్యులు చాలా తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,అటువంటి కార్మికులు ఇప్పటికైనా వారి ఆర్థిక ఇబ్బందిని గుర్తించి, విధులకు రావాలని కోరారు. విధులకు రావడానికి సిద్ధంగా ఉన్న కార్మికులకు ఉద్యోగం చేసుకునే విధంగా సహాయం చేయడానికి ఏఐటీయూసీ ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుందని తెలిపారు.అనంతరం 2022-23 సంవత్సరంలో ఉత్తమ సింగరేణి కార్మికుడిగా ఎన్నికై కొత్తగూడెంలో జరిగిన గణతంత్ర వేడుకలలో సింగరేణి సిఎండి ఎన్ బలరాం నాయక్ చేతుల మీదుగా సన్మానించబడిన కేకే 5 గని ఎస్డిఎల్ ఆపరేటర్ జెస్సీ రాజు కు, అదేవిధంగా జనవరిలో జరిగిన కోలిండియా హాకీ టోర్నమెంట్లో సింగరేణి గోల్డ్ మెడల్ సాధించగా,హాకీ జట్టు క్రీడాకారులైన కేకే 5 గనికి చెందిన కార్మికులు శివ, క్రాంతి లను ఏఐటీయూసి ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, ఏఐటీయూసీ ఏరియా నాయకులు వెల్ది ప్రభాకర్, నాగేశ్వర్ నాయక్, బ్రాంచ్ సోషల్ మీడియా ఇంచార్జ్ గోవిందుల రమేష్, గని ఫిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శి ప్రేంలాల్,నాయకులు సట్ట కొండయ్య, గుమ్మడి సంపత్, మారం రాజు, రాజేందర్ నాయక్, జవ్వాజి శ్రీనివాస్, రాంబాబు,భగవాన్ రెడ్డి,పంగ చంద్రశేఖర్, తిరుపతి, గట్టయ్య ,బానయ్య లు పాల్గొన్నారు.



## భువనగిరి సాయి కన్వెన్షన్ లో మాజీమంత్రి తన్నీరు హరీష్ రావుని సన్మానించిన జిల్లా ఎరుకల సంఘం అధ్యక్షుడు కుతాడి సురేష్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 02 :యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ సాయి కన్వెన్షన్ సెంటర్లో శుక్రవారం రోజు బిఆర్ఎస్ పార్టీ భువనగిరి నియోజకవర్గం స్థాయి సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి తనీరు హరీష్ రావుని సన్మానించిన యాదాద్రి భువనగిరి జిల్లా ఎరుకల సంఘం అధ్యక్షుడు మరియు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కుతాడీ సురేష్,వీరితోపాటు ఎరుకల సంఘం జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఇంద్రవెల్లి సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

మందమర్రి ఫిబ్రవరి 2: వార్త మిర్రర్ ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంద్రవెల్లిలో నిర్వహిస్తున్న పునః నిర్మాణ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతుండగా, ఈ సభకు మండలం,పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నేతలు శుక్రవారం పెద్ద ఎత్తున ఇంద్రవెల్లికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడుతూ, రాష్ట్రంలో మొట్టమొదటిసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం,అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం మొట్టమొదటి బహిరంగ సభ ఇంద్రవెల్లిలో నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ సభకు రాష్ట్ర మంత్రివర్గం, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొనున్నారు. సభా వేదికపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీల అమలు తోపాటు ఇతర పథకాలపై సైతం ప్రసంగించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా రానున్న పార్లమెంట్ ఎన్నికల శంఖారావాన్ని సైతం ఇదే వేదిక పై రేవంత్ రెడ్డి మ్రోగించడం జరుగుతుందన్నారు. ఇంద్రవెల్లి సభకు చెన్నూరు శాసనసభ్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి సారథ్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ప్రజలు మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, నాయకులు సోత్కు సుదర్శన్, మంద తిరుమల్ రెడ్డి,నేరువట్ల శ్రీనివాస్, గుడ్ల రమేష్, ఎండి జమీల్, ఎండి సుకూర్, కదలి శ్రీనివాస్, పైడిమల్ల నర్సింగ్, కడారి జీవన్ కుమార్, ఆలం శంకర్, జమాల్పురి నర్సోజి, లూథర్, ఓడ్నాల కొమురయ్య, ఏటూరి సత్యనారాయణ వేముగంటి రవీందర్, ఆకుదారి శ్రీనివాస్, రావుల శ్రీనివాస్, వడ్లకొండ రంజిత్ గౌడ్, బండారి శ్రీనాథ్, శ్రీరాముడు సాయి, కాల్వ కుమార్, రేగుంట రాజయ్య, శేఖర్, నాసర్, హనుమంతు, మల్లేష్, పోషం,శ్రీనివాస్,మహిళ నాయకులు పాల్గొన్నారు.

## సర్పంచ్ బత్తిని తిరుమలేష్ ను సన్మానించిన గ్రామ పెద్దలు



వార్త మోత్కూర్ ఫిబ్రవరి 2మోత్కూర్ మండలం పనకబండ గ్రామ తొలి మరియు ఉత్తమ సర్పంచి బత్తిని తిరుమలేష్ ఐదు సంవత్సరాల పదవి కాలనీ విరమించుకుంటున్న సందర్భంగా గ్రామ పెద్దల సమక్షంలో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చేసిన పనులను పనితనాన్ని పలువురు కొనియాడారు .ఈ కార్యక్రమంలో పొన్నె బోయిన రమేష్ లోతుకుంట స్వామి బత్తిని మహేష్ నల్లబోగుల ఉప్పలయ్య బత్తిని మల్లయ్య సుదగాని పాండు బత్తిని గోపాల్ రాధారపు రమేష్ వడ్డేపల్లి యాదగిరి లోతుకుంట డగయ్య నల్లబోగుల సతీష్ బోటిక ధనంజయ్ పొన్నె బోయిన మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.



వార్త మిర్రర్ ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఫిబ్రవరి 2

శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేంద ర్ రెడ్డి 70వ, జన్మదినం సందర్భంగా ఆయనను కలిసి, శాలువాతో సన్మానించి, అభినందనలు తెలిపిన లయన్ కె. వి. రమేష్ రాజు (మాజీ ట్రాఫిక్ అడ్వైసరీ మెంబెర్ ), ఇబ్రహీంపట్నం బ్రాంచ్ యూనియన్ బ్యాంకు మేనేజర్ గిరి .

## గ్రామ సర్పంచుల బాధ్యతలు చేపట్టనున్న స్పెషల్ ఆఫీసర్ అధికారులు



మిర్యాలగూడ, ఫిబ్రవరి 2:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలంలోని 46గ్రామపంచాయతీల సర్పంచుల పదవీ కాలం శుక్రవారం ముగియ నుండటంతో వారి స్థానంలో 16మంది గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారులను స్పెషల్ ఆఫీసర్స్ గా జిల్లా కలెక్టర్ నియమించినట్టు స్థానిక ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి విలేఖరులకు తెలిపారు. ఆలగడప, సుబ్బారెడ్డిగూడెంలకు ఆర్డబ్లుఎస్ డిఇఇ పి. సంపత్ కుమార్, అవంతిపుర, బాదలపురంలకు ఆర్డబ్లు ఎస్ ఎఇఇ మౌనిక, రాయినిపాలెం, ముల్కలకాల్వ, జాలు బాయి తండాలకు డీటీ రఘు, రుద్రారం, లక్ష్మీపురం, కొత్తపేటలకు ఎఇఇ నీటిపారుదల విజయలక్ష్మి, కొత్తగూడెం, కిష్టాపురంలకు టీ. వీరారెడ్డి, చింతపల్లి, సీత్యాతండా, టీక్యా తాండలకు ఎఇఇ మధుసుధనరావు, వెంకటాద్రిపాలెం, జంకుతండాలకు మండల పరిషత్ సూపరింటెండెంట్ పి. కరుణాకర్ రావు, గూడూరు, హట్యాతండా, బొట్యనాయక్ తండాలకు ఎంఎఓ జి.సరిత, జప్తివీరప్పగూడెం, అన్నారం, భల్లునాయక్ తండా, జటావత్ తండాలకు నీటిపారుదల ఎఇఇ ఎం. శ్రీనివాసులు, శ్రీనివాస్ నగర్, దుబ్బతండా, దీరావత్ తండాలకు నీటి పారుదల ఎఇఇ వెంకటరమణ, తుంగపాడు, సామ్యాగానితండ, లావుడితాండలకు రవినాయక్ హార్టికల్చర్ ఆఫీసర్, చిల్లపురం, భాగ్యగోపసముద్రం తండా, కుంటకింది తాండలకు ఎఇఇ జి.శ్రవణ్ రెడ్డి, వాటర్ ట్యాంక్ తండా, కుర్యతండా, గోగువారిగూడెం, ఐలాపురంలకు ఆర్.రామకృష్ణ, తక్కెళ్లపాడు, జేత్యాతండా, దొండవారిగూడెంలకు డి. హరిబాబు, యాదగార్పల్లి, కాల్వపల్లి, కాల్వపల్లి తండాలకు ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మిలు స్పెషల్ ఆఫీసర్స్ గా వ్యవహరిస్తారని ఆమె తెలిపారు.



## గ్రామ ప్రత్యేక అధికారిగా దశరథ నాయక్ బాధ్యతలు

చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల మండలం గుండ్రంపల్లి గ్రామంలో సర్పంచ్ పదవీ కాలము పూర్తి అయిన సందర్భంగా ప్రత్యేక అధికారిగా శుక్రవారం నాడు చిట్యాల మండల తహసీల్దార్ దశరథ నాయక్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్న ప్రభుత్వ ఆదేశాల అనుసారం సమస్యలను పరిష్కరిస్తామని ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకం లబ్ధిదారునికి అందజేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## దేవపాల అందించిన సేవలు మరువలేనివి

చిట్యాల వార్తా మిర్రర్:విద్యాభివృద్ధికి ప్రభుత్వ ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పని పనిచేయాలని చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం డి.స్వామి అన్నారు. మండలంలోని ఉరుమడ్ల జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎంగా పనిచేసి బదిలీపై వెళ్ళిన దేవపాలకు పాఠశాల ఆవరణలో శుక్రవారం ఏర్పాటు చేసిన వీడ్కోలు సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఉరుమడ్ల గ్రామంలో విద్యార్థులకు హెచ్ఎం గా దేవపాల అందించిన సేవలను పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్ళిన హెచ్ఎం దేవపాలను ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లతీఫ్, నాగయ్య, నజీరున్నిస, మహేశ్వరీ, క్రిష్ణ. శ్రీనువాస్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం క్రిష్ణమూర్తి, ఉపాధ్యాయులు యాదయ్య, రామూర్తి పాల్గొన్నారు.

## నేరస్తులను పెట్టుకోవడంలో సిసి కెమెరాల పాత్ర కీలకం

### దుకాణ యజమానులకు సిసి కెమెరాల గూర్చి పలు సూచనలు చేసిన కోహెడ ఎస్సై తిరుపతి



వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 2సిద్దిపేట జిల్లా కోహెడ మండలకేంద్రంలో ఎస్సై తిరుపతి తమ సిబ్బందితో కలిసి ఆకస్మికంగా పాన్ షాపు,బేకరీ లలో నిషేధిత మత్తు పదార్థాలు వున్నాయోమెనని తనిఖీలు చేయడం జరిగింది.అనంతరం షాపు హోజమానులలో ఎస్సై మాట్లాడుతూ షాప్ ల ముందు సిసి కెమెరాలు తప్పకుండా అమర్చుకోవలని సూచించారు.ఒక్క సిసి కెమెరా 100 పోలీసులతో సమానమని ఏదైనా నేరం జరిగితే సిసి కెమెరా ప్రత్యక్ష సాక్షులుగా ఉపయోగపడతాయని అన్నారు.ఇంటి యజమానులు కూడా సిసి కెమెరాలు పెట్టుకుంటే భద్రత పరంగా బాగుంటుందని తెలిపారు.అనంతరం ఎస్సై షాపుయజమానులకు,ప్రజలకు పోలీస్ స్టేషన్ ఆవరణలో సిసి కెమెరాల వల్ల ప్రయోజనాలను వివరించారు. ఈకా ర్యక్రమం లోపోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కొండ భీమనపల్లి గ్రామానికి సేవ చేయడం ఆనందదాయకం

### గ్రామాభివృద్ధికి తోడ్పడిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు

### కొండ భీమనపల్లి మాజీ గ్రామ సర్పంచ్ మునుకుంట్ల విద్యావతి వెంకటరెడ్డి






దేవరకొండ ఫిబ్రవరి 02 వార్త మిర్రర్ :గ్రామానికి సేవ చేయడం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి గ్రామ సర్పంచిగా గెలిపించి గడచిన 5 సంవత్సరాల్లో గ్రామంలో చాలా అభివృద్ధిని చేయడానికి ఇంత మంచి అవకాశం ఇచ్చిన గ్రామస్తులకు ధన్యవాదాలు తెలియజేసిన కొండ భీమనపల్లి గ్రామ సర్పంచ్ మునుకుంట్ల విద్యావతి వెంకటరెడ్డి. దేవరకొండ మండలం కొండ భీమనపల్లి గ్రామంలో శుక్రవారం నాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని గ్రామస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకొండ ఎంపీడీవో శర్మ హాజరయ్యారు. అనంతరం కొండ భీమనపల్లి ప్రత్యేక అధికారిగా దేవరకొండ ఎంపీడీవో శర్మ బాధ్యతలను స్వీకరించారు. అనంతరం కొండ భీమనపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని శాలువాలతో సత్కరించి ఆత్మీయ సన్మాన కార్యక్రమం ద్వారా వారికి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా కొండ భీమనపల్లి గ్రామ మాజీ సర్పంచ్ శ్రీమతి మునుకుంట్ల విద్యావతి వెంకటరెడ్డి మాట్లాడుతూ రెండుసార్లు జిల్లా స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా,5 సార్లు జాతీయ స్థాయిలో కొండ భీమనపల్లి గ్రామపంచాయతీకి ఎంపిక అయ్యింది. గ్రామంలో గడిచిన ఈ ఐదు సంవత్సరాల లో సర్పంచిగా గ్రామంలో విధులు నిర్వహించడం పలు అభివృద్ధి కార్యక్రమాలకు పాలుపంచుకోవడం చాలా సంతోషకరంగా ఉందని ఆమె అన్నారు. గ్రామంలో ముఖ్యంగా సిసి రోడ్ల నిర్మాణం మంచినీటి సౌకర్యం పల్లె ప్రకృతి వనాలు తెలంగాణ క్రీడా ప్రాంగణం పాఠశాలలో కనీస సౌకర్యాలు స్మశాన వాటిక నర్సరీలను ఏర్పాటు చేయడం చాలా సంతోషకర విషయం అని ఆమె అన్నారు. గ్రామంలో సర్పంచ్ హయాంలోనే పూర్తిస్థాయిలో కొండ భీమన పల్లి గ్రామాన్ని అభివృద్ధి పరచడం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం తన బాధ్యతగా గ్రామాలలో తన సొంత ఖర్చులతో కొన్ని దైవ కార్యక్రమాలు నిర్వహించడం కూడా బాధ్యతగా గ్రామానికి కృషి చేశానన్నారు. గ్రామంలో అనునిత్యం ప్రజల సౌకర్యార్థం వారికి తగిన అవసరాలను గ్రామంలో ఎదుర్కొన్న సమస్యల పట్ల అనునిత్యం పోరాడుతూ వాటిని క్రియాశీలకంగా నెరవేర్చడంతన వంతు బాధ్యత అని ఆమె అన్నారు. కొండభీమనపల్లి గ్రామ ప్రజలు తనకు సర్పంచ్ గా అవకాశం ఇచ్చి గడిచిన 5 సంవత్సరాలలో గ్రామంలో గ్రామస్తులకు గ్రామ ప్రజలకు సుపరిపాలన అందించాలని సదుద్దేశంతో గ్రామస్తులకు వారు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సుభిక్ష పాలన అందించాలన్న లక్ష్యంతోనే పనిచేశానని ఆ విషయంలో ఎవరినైనా నొప్పించిన మెప్పించిన అది గ్రామాభివృద్ధికి కోసమే తప్ప ఎవరిని మెప్పించాలన్న సదుద్దేశం తనకు లేదని ఆమె అన్నారు.గ్రామస్తులు గ్రామ ప్రజలకు గ్రామ సర్పంచిగా ఎన్నుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పడి అందులో గ్రామ సర్పంచిగా తనకు అవకాశం ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. అనంతరం గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామంలో ప్రస్తుతం సర్పంచ్ పాలన ముగిడయంతో ప్రత్యేక అధికారిగా వారికి అనుబంధంగా గ్రామ సెక్రెటరీ నియమించడం గ్రామస్తులు గ్రామాభివృద్ధిలో అధికారులకు సహకరించాలని గ్రామాభివృద్ధికి తోడ్పడాలని గడిచిన కాలంలో సర్పంచ్ కి తమ సహాయ సహకారాలు అందించిన గ్రామ ప్రజలు ప్రత్యేక అధికారులకు కూడా తమ సహాయ సహకారాలు అందించి గ్రామ అభివృద్ధిలో తోడ్పడాలని వారు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాండరయ్య, గ్రామ వార్డు సభ్యులు గీతా శ్రీనయ్య లలిత ఉమామహేశ్వరి బేబీ ఆంజనేయులు రామేశ్వరమ్మ వస్త్రం కళ్యాణి రమేష్ మారోని కో ఆప్షన్ సభ్యులు జిల్లా సత్తయ్య,గ్రామసెక్రెటరీ, గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ మంత్రి పదవి ఇవ్వాలి

### యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ దుబ్బ చరణ్



దేవరకొండ ఫిబ్రవరి 02 వార్త మిర్రర్ :కాంగ్రెస్ పార్టీ దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మంత్రి పదవి ఇవ్వాలని దేవరకొండ యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ దుబ్బ చరణ్ కోరారు. శుక్రవారం నాడు వార్త మిర్రర్ ప్రతినిధితో మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో ప్రజా తీర్పుతో ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీకి, అఖండ మెజారిటీ విజయాన్ని అందించిన తెలంగాణ రాష్ట్ర ప్రజలకు వారి అభ్యున్నతికి కృషి చేయాలంటే గిరిజన స్థాయి ముద్దుబిడ్డగా అంచలంచలుగా ఎదిగిన దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మంత్రి పదవి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని వారు కోరారు. నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం లో వెనుకబడిన గిరిజన ముద్దుబిడ్డగా తన చిన్ననాటి నుండి కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘ అనుభవం ఉన్న మార్కెట్ కమిటీ చైర్మన్ గా, దేవరకొండ ఎమ్మెటీన్గా, నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ గా పనిచేసిన అనుభవం నేనావత్ బాలునాయక్ ఉందని అలాంటి వ్యక్తికి మంత్రి పదవి ఇస్తే వెనుకబడిన ప్రాంతాలు సమన్యాయం చేకూర్చాగలాడని ఆయన తెలిపారు. ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల పేదేంటి బిడ్డలకు అండదండగా వారిని అన్ని రకాలుగా ప్రగతి పథంలో నడిపేందుకు ఆయన కృషి చేస్తారని వారు తెలియజేశారు. దేవరకొండ నియోజకవర్గం లో 2009 నుండి 2014 వరకు ఎమ్మెల్యేగా పనివేసిన నేనావత్ బాలునాయక్ దేవరకొండ నియోజకవర్గం తన వంతు ముఖ్యపాత్ర పోషించారని వారు తెలిపారు. దేవరకొండ నియోజకవర్గం లో వంద పడకల ఆసుపత్రి, అర్టిఓ కార్యాలయం పలు ప్రభుత్వ కార్యాలయాలకు నాంది పలికారని ఆయన ప్రత్యేక చొరవతో దేవరకొండ నియోజకవర్గం లో ప్రభుత్వ కార్యాలయాలు, కాలేజీలు ఏర్పాటు చేశారని ఇలాంటి వ్యక్తికీ మంత్రి పదవి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇస్తే పదవి కి సముచిత న్యాయం చేస్తారని ఆయన వ్యాఖ్యానించారు.దేవరకొండ నియోజకవర్గం లో ప్రజల కోసం ప్రతిపక్షంలోను, ఎమ్మెల్యే గా పనిచేస్తున్న సమయంలో ఏనాడు కార్యకర్తలను మరవని వ్యక్తిగా బాలునాయక్ ఉన్నారని దేవరకొండ నియోజకవర్గం ప్రజలు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చొరవ మేరకు నేనావత్ బాలు నాయక్ ను మంత్రిగా పదవి బాధ్యతలు చేపడితే తన అప్పగించిన మంత్రి పదవికి సంపూర్ణ న్యాయం చేకూరుస్తారనిఆయన అభిప్రాయపడ్డారు...



## చింత బావి గ్రామ ప్రజలకు ఆజన్మాంతం రుణపడి ఉంటా

### గ్రామానికి సేవ చేయడం, అభివృద్ధి పథంలో నడపడం గొప్ప వరం

### చింత బావి మాజీ గ్రామ సర్పంచ్ నోముల మల్లేష్ యాదవ్

దేవరకొండ ఫిబ్రవరి 02 వార్త మిర్రర్::చింతబావి గ్రామానికి సర్పంచిగా బాధ్యతలు చేపట్టి గ్రామాభివృద్ధిలో సహకారం అందించిన గ్రామస్తులకు గ్రామ ప్రజలకు తన ఆజన్మాంతం రుణపడి ఉంటానని చింత బావి గ్రామ మాజీ సర్పంచ్ నోముల మల్లేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం నాడు దేవరకొండ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన దేవరకొండ నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ మంత్రివర్యులు సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామావత్ రవీంద్ర కుమార్ ల చేతులకు మీదుగా చింత బావి గ్రామ సర్పంచ్ నోముల మల్లేష్ యాదవ్ ను శాలువాతో సత్కరించి మొమెంటును అందజేశారు.. అనంతరం చింత బావి గ్రామ సర్పంచిగా పనిచేసే అవకాశాన్ని కల్పించిన గ్రామ ప్రజలకు గ్రామాభివృద్ధిలో సహకరించిన అధికారులకు పార్టీ నాయకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో పూర్తిస్థాయిలో సిసి రోడ్ల నిర్మాణం, పల్లె ప్రకృతి వనం,నర్సరీ,స్మశాన వాటిక గ్రామంలో పలు అభివృద్ధి పనులకు సహకరించిన గ్రామ ప్రజలకు అధికారులకు పార్టీ నాయకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు సర్పంచ్ గా విరమణ పొందిన గ్రామాభివృద్ధిలో ఉండాలని గ్రామాభివృద్ధికి మరింత సహకార అందిస్తానని ఆయన తెలిపారు. గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా గ్రామానికి గ్రామ ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక అధికారుల పాలన ఉంటుందని అధికారులకు తను చేదోడువాదోడుగా తన సహాయ సహకారాలు అందిస్తానని ఆయన అన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలి

### టీజీవిపిరాష్ట్ర కార్యదర్శి కొత్త అఖిల్ గౌడ్



కొండ మల్లేపల్లి ఫిబ్రవరి 02 వార్త మిర్రర్ ::రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని నియమించాలని టీజీవిపి రాష్ట్ర కార్యదర్శి కొత్త అఖిల్ గౌడ్ ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు. కల్లబొల్లి కబుర్లు , మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు నెలలు గడుస్తున్నా విద్యాశాఖ మంత్రిని నియమించక పోవడం ఎంతవరకు న్యాయం రాష్ట్రంలో ప్రభుత్వ బడులలో మధ్యాహ్నం భోజన సమస్యలు మరియు హాస్టల్లో సమస్యలను పట్టించుకోకపోవడం చాలా ఘోరమైన పరిస్థితి ఇప్పటికీ అక్కడక్కడ ఫుడ్ పాయిజన్ జరగడం పై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి పరిస్థితి విద్యార్థులకు అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల ఉద్యోగాల జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని మాయమాటలు చెప్పి నిరుద్యోగ య- వతను మోసం చేసిందని అన్నారు. వెంటనే విద్య శాఖ మంత్రి నియమించి జాబ్ కాలండను విడుదల చేయండి డిమాండ్ చేశారు.



## జన సైనికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 02చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామానికి సంబంధించిన జనసేన సైనికుడు జనవరి 18 న రోడ్డు ప్రమాదంలో మరణించిన సంగం చంద్రశేఖర్ కుటుంబానికి జనసేన పార్టీ ఆధ్వర్యంలో 40,000 వేల రూపాయలు వారి కుటుంబానికి అందజేయడం జరిగింది.చౌటుప్పల్ మండల అధ్యక్షులు పర్నే శివారెడ్డి మాట్లాడుతూ మన నుంచి దూరమైన జనసైనికుడు క్రియాశీల సభ్యుడు పార్టీ అధినాయకత్వం నుంచి ఐదు లక్షల రూపాయలు అందజేస్తాము అని కుటుంబ సభ్యులకి హామీ ఇచ్చారు.వారి కుటుంబానికి అండగా ఉంటాం అంటూ విరాళాలు అందించిన జనసైనికులకు, అభిమానులకు పేరు పేరున నా హృదయపూర్వక అభనందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పర్నె శివారెడ్డి,పల్చం శ్రీకాంత్, మార్ల శ్రీశైలం, చెరుకు లింగస్వామి, మారగోని శివ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు..

## తెలకపల్లి మండలం రామగిరి గ్రామంలో ఎర్రమట్టి గుట్టలో అక్రమంగా మైనింగ్ తవ్వకాలు




లినాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి వార్త మిర్రర్ ఫిబ్రవరి/02/24తెలకపల్లి మండలం రామగిరి గ్రామంలో రామాలయానికి ఎదురుగా ఉన్న రామగిరి గుట్ట సర్వే నెంబర్ 188 ప్రభుత్వ భూమి నుండి గత రెండు సంవత్సరాలుగా ఎర్రమట్టి త్రవ్వకాలు జరుగుతున్నాయి, రాజకీయ అండదండలతో 11 ఎకరాల మేరకు ఎర్రమట్టి గుట్ట నుండి మట్టిని తరలిస్తున్నారు, ప్రకృతి సంపదకు కేంద్ర బిందువుగా ఎర్ర మట్టి దిబ్బేలు ఉన్నాయని. ఎర్ర మట్టిని తవ్వితే ప్రకృతి వనరులు ద్వ%శీ%శం అవుతున్నాయని ప్రకృతిని కాపాడాల్సిన అధికారులే దళారులు ఇచ్చే సొమ్ముకు భూమాతను తాకట్టు పెడుతున్నారు, ప్రకృతి వనరులను కాపాడకపోతే భవిష్యత్తులో అతివృష్టి. అనావృష్టి లతో మానవ మనగడకు ప్రశ్నార్థకంగా మారుతుందని ప్రకృతికి సంపదను దోచుకుంటున్న దళారులను అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుకుంటున్నారు,విషయం తెలుసుకున్న ఒక జర్నలిస్టు అక్కడికి వెళ్ళగా అతడిని టిప్పర్ డ్రైవర్ దుర్భాషలాడాడు అక్కడ హిటాచితో దాదాపు ఒక 4 టిప్పర్లతో మట్టిని తరలిస్తున్నారు, వెంటనే తెలకపల్లి మండల రెవెన్యూ ఆఫీసర్ కి మరియు పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇచ్చాడు, విషయం తెలుసుకున్న టిప్పర్ లు వెంటనే హుటాహుటిగా అక్కడి నుండి తీసుకుని పారిపోయారు, మండల రెవెన్యూ అధికారి %=×% అధికారిని సంఘటన స్థలానికి పంపించి అక్కడ విషయాలు తెలుసుకున్నారు, అలాగే తెలకపల్లి సబ్ ఇన్స్పెక్టర్ రామేశ్వర్ రెడ్డి ఘటన స్థలానికి వచ్చి పరిశీలించారు, %=×% ఇచ్చిన సమాచారం మేరకు అక్కడ పనిచేస్తున్న వెహికల్స్ మీద కేసు నమోదు చేస్తామని ఈ అక్రమ మట్టి తరలిస్తున్న ఎలాంటి వారైనా సరే చర్యలు తప్పవన్నారు, మండల రెవెన్యూ అధికారులు ఎవరైనా సహాయం చేసినా వారిపై కూడా చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో తెలిపాడులి

# ఇండియన్ రైల్వే మాదిరి.. 24 గంటలు మెట్రో ఎందుకు నడపలేరు.. దీనికి కారణం ఏమిటి

మెట్రో సేవను 24/7 నడపడం సాధ్యం కాదు. చివరి రైలు రాత్రి 11.30 గంటల వరకు నడుస్తుందని, ఆ తర్వాత 12.30 గంటలకు డిపోకు చేరుకుంటుంది. దీని తరువాత, ఉదయం 5.30 గంటలకు రైలును నడపడానికి ఉదయం 4.30-4.45 నుండి సన్నాహాలు ప్రారంభమవుతాయని ఆయన చెప్పారు. ఇలా చూస్తే సమయం 12.30 నుండి 4.30. ఈ సమయంలో, అన్ని రైళ్లు పరీక్షించడం జరుగుతుంది. ఇదీ భద్రతకు చాలా ముఖ్యమైనది. ఇది కాకుండా, ఇండియన్ రైల్వే మాదిరి.. 24 గంటలు మెట్రో ఎందుకు నడపలేరు.. దీనికి కారణం ఏమిటి శ్రీశ్రీశ్రీ భారతీయ రైల్వేలు ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద రైలు నెట్‌వర్క్. ఇది మాత్రమే కాదు, రైల్వే తన సేవలను 24 గంటలు అందిస్తుంది. మరోవైపు, ఢిల్లీ, ముంబై సహా అనేక మెట్రో నగరాల్లో ప్రజలకు మెట్రో రైల్ పెద్ద మద్దతుగా నిలుస్తోంది. అయితే మెట్రో రైలు 24 గంటలు ఎందుకు సేవలు అందించడం లేదని ఎప్పుడైనా ఆలోచించారా? మెట్రో రైలు 24 గంటలు ఎందుకు నడవదు. దాని వెనుక కారణం ఏమిటో తెలుసుకోండి.మెట్రో సిటీలో నిత్యజీవితంలో మెట్రో రైలు పెద్ద భాగమైంది. ఉదయం నుండి అర్ధరాత్రి వరకు, మెట్రో ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి చేరుకోవడానికి అత్యంత అనుకూలమైన మార్గం. కానీ చాలా చోట్ల మెట్రో ఉదయం 5.30 గంటలకు ప్రారంభమై రాత్రి 11.30 గంటల వరకు కొనసాగుతుంది. అయితే రాత్రిపూట మెట్రో ఎందుకు నడపలేదో తెలుసా?ఉదయం నుంచి రాత్రి వరకు మెట్రో నడుస్తోంది. ఆ తర్వాత మెట్రోకు మరమ్మత్తు అవసరం, ఇది రాత్రి సమయంలో జరుగుతుంది. అందుకే 24 గంటలూ మెట్రో నడవడం లేదు. ఇది కాకుండా, ఢిల్లీ మెట్రో మాజీ మేనేజింగ్ డైరెక్టర్, మంగు సింగ్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, మెట్రో సేవను 24/7 నడపడం సాధ్యం కాదు. చివరి రైలు రాత్రి 11.30 గంటల వరకు నడుస్తుందని, ఆ తర్వాత 12.30 గంటలకు డిపోకు చేరుకుంటుంది. దీని తరువాత, ఉదయం 5.30 గంటలకు రైలును నడపడానికి ఉదయం 4.30-4.45 నుండి సన్నాహాలు



ప్రారంభమవుతాయని ఆయన చెప్పారు. ఇలా చూస్తే సమయం 12.30 నుండి 4.30. ఈ సమయంలో, అన్ని రైళ్లు పరీక్షించడం జరుగుతుంది. ఇది భద్రతకు చాలా ముఖ్యమైనది. ఇది కాకుండా, ట్రాక్ మరమ్మత్తుతో సహా ప్రతి రకమైన విషయాలు ఈ సమయంలో పరీక్షిస్తారు. అందుకే రాత్రి పూట మెట్రో నడవదు.%రూ. 700లకు థార్ అడిగిన చిన్నారి.. నేరుగా ఫ్యాక్టరీకే.మెట్రో రైళ్లు నడిచే దేశంలోని పెద్ద నగరాల్లో, రైళ్లు, ట్రాక్‌ల నిర్వహణ రాత్రి సమయంలో జరుగుతుంది. భద్రత కోసం ట్రాక్‌ల నిర్వహణ చాలా ముఖ్యం, దీని కారణంగా మెట్రో రైలు రాత్రిపూట నడవదు. మరిన్ని జాతీయ వార్తల కోసం క్లిక్ చేయండి..

# కుప్ప కూలిన పేటీఎం స్టాక్స్.. 9700 కోట్ల ఇన్వెస్టర్ల డబ్బు ఆవిరి

ప్రస్తుతం పేటీఎం అనేక అడ్డంకులను ఎదుర్కొంటోంది. పలు ఫిన్‌టెక్ కంపెనీలపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆంక్షలు విధిస్తోంది. పేటీఎం పేమెంట్ బ్యాంక్స్‌పై ఆర్బీఐ విధించిన ఆంక్షలతో పేటీఎం షేర్ హోల్డర్లలో ఆందోళన మొదలైంది. దీంతో తమ షేర్లను విక్రయించేందుకు షేర్ హోల్డర్లు ఎగబడ్డారు. క్షణాల్లోనే స్టాక్స్‌లో క్షీణత నమోదైంది. ఈ నేపథ్యంలోపేటీఎం స్టాక్స్..: కుప్ప కూలిన పేటీఎం స్టాక్స్.. 9700 కోట్ల ఇన్వెస్టర్ల డబ్బు ఆవిరిదేశంలో పేటీఎం పేమెంట్స్ బిజినెస్‌లో జోరందుకుంది. తక్కువ సమయంలోనే వినియోగదారులకు మరింత చేరువయ్యింది. ప్రస్తుతం పేటీఎం అనేక అడ్డంకులను ఎదుర్కొంటోంది. పలు ఫిన్‌టెక్ కంపెనీలపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆంక్షలు విధిస్తోంది. పేటీఎం పేమెంట్ బ్యాంక్స్‌పై ఆర్బీఐ విధించిన ఆంక్షలతో పేటీఎం షేర్ హోల్డర్లలో ఆందోళన మొదలైంది. దీంతో తమ షేర్లను విక్రయించేందుకు షేర్ హోల్డర్లు ఎగబడ్డారు. క్షణాల్లోనే స్టాక్స్‌లో క్షీణత నమోదైంది. ఈ నేపథ్యంలోపేటీఎం స్టాక్స్ కుప్పకూలిపోయాయి. పేటీఎంపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చర్య తర్వాత భారీ నష్టాన్ని చవి చూసింది. క్షణాల్లోనే పేటీఎం స్టాక్ 20 శాతం క్షీణతకు గురైంది. %ఖ్చీఎ% యాజమాన్యంలోని %ూఅవ%97 కమ్యూనికేషన్స్ లిమిటెడ్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 38,600 కోట్లు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవలి నిర్ణయంతో ఇన్వెస్టర్ల డబ్బు రూ.9,700 కోట్లు వరకు ఆవిరైపోయాయి.నిజానికి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్‌ని ఫిబ్రవరి తర్వాత ఏదైనా కస్టమర్ ఖాతా, వాలెట్‌లో డిపాజిట్లు స్వీకరించకుండా లేదా %ఖీఖుగ్ఖుస్త్ర%లో టాప్ అప్ చేయకుండా నిషేధించిన తర్వాత పేటీఎంస్టాక్‌లో ఈ పతనం వచ్చింది. పేటీఎం షేర్ల కోసం ఎలాంటి గణాంకాలు




కనిపిస్తున్నాయో కూడా తెలుసుకుందాం. షేర్లు 20 శాతం లోయర్ సర్క్యూట్‌ను తాకాయి. దీని కారణంగా బీఎస్ఇలో కంపెనీ షేర్లు రూ.608.80కి చేరాయి. కాగా ఒక రోజు ముందు కంపెనీ షేర్లు రూ.761 వద్ద ముగిశాయి. విశేషమేమిటంటే కంపెనీ 52 వారాల గరిష్ట స్థాయి అక్టోబర్ 20న వచ్చింది. ఆ రోజు కంపెనీ షేర్లు రూ.998.30కి వచ్చాయి. అప్పటి నుండి దాదాపు 100 రోజులు గడిచాయి. ఈ కాలంలో కంపెనీ షేర్లు 39 శాతం పడిపోయాయి. రానున్న రోజుల్లో కంపెనీ షేర్లలో మరింత క్షీణత కనిపించవచ్చు.

# నిర్మలమ్మ కీలక ప్రకటన.. గర్భాశయ క్యాన్సర్‌ను నిరోధించేందుకు వ్యాక్సిన్

దేశంలో మరిన్ని వైద్య కళాశాలలను ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ ప్రణాళికను కూడా ఆర్థిక మంత్రి ప్రకటించారు. దేశంలో మరిన్ని మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోందన్నారు. ఇందుకోసం ఒక కమిటీని ఏర్పాటు చేస్తుంది. ముఖ్యంగా గర్భాశయ క్యాన్సర్?ను నివారించడానికి బాలికలకు టీకాలు వేయడాన్ని ప్రోత్సాహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం, 2024: నిర్మలమ్మ కీలక ప్రకటన.. గర్భాశయ క్యాన్సర్‌ను నిరోధించేందుకు వ్యాక్సిన్‌దేశంలోని ఇమ్యునైజేషన్ కార్యక్రమంలో హ్యూమన్ పాపిలోమా వైరస్? వ్యాక్సిన్ (%ూఎ% )ని చేర్చాలనే ఉద్దేశాన్ని ప్రభుత్వం ప్రకటించడంతో గర్భాశయ క్యాన్సర్‌ను నిరోధించే టీకాలు చౌకగా మారే అవకాశం ఉంది. క్యాన్సర్ వ్యాక్సినేషన్, కొత్త మెడికల్ కాలేజీలను ప్రారంభించడం, ఆశా, అంగన్‌వాడీ వర్కర్లకు ఆయుష్మాన్ భారత్ కవర్‌ను విస్తరించడంపై ప్రభుత్వం దృష్టి సారిస్తుందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. గర్భాశయ క్యాన్సర్ నివారణకు 9 నుంచి 14 ఏళ్లలోపు బాలికలకు టీకాలు వేయడాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం, ఈ వ్యాక్సిన్ ప్రైవేట్ ఆసుపత్రులలో మాత్రమే అందుబాటులో ఉంది. ఒక్కో మోతాదుకు రూ.4,000 వరకు ఖర్చవుతుంది.దేశంలో మరిన్ని వైద్య కళాశాలలను ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ ప్రణాళికను కూడా ఆర్థిక మంత్రి ప్రకటించారు. దేశంలో మరిన్ని మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోందన్నారు. ఇందుకోసం ఒక కమిటీని ఏర్పాటు చేస్తుంది. ముఖ్యంగా గర్భాశయ క్యాన్సర్?ను నివారించడానికి బాలికలకు టీకాలు వేయడాన్ని ప్రోత్సాహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ క్యాన్సర్?పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మాతా శిశు సంరక్షణ కోసం వివిధ పథకాలను అమలు చేయడంలో సినర్జీ కోసం ఒక సమగ్ర కార్యక్రమం కిందకు తీసుకురానున్నట్లు ఆమె తెలిపారు. అలాగే



అంగన్‌వాడీ కేంద్రాలను అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు. మెరుగైన పోషకాహార పంపిణీ, బాల్య సంరక్షణ, అభివృద్ధి కోసం వేగవంతం చేస్తామని ఆమె చెప్పారు.ఇదిలా ఉండగా, తాజాగా గర్భశయ క్యాన్సర్ కారణంగా బాలీవుడ్ హీరోయిన్ పూనమ్ పాండే (32) కన్నుమూశారు. నిన్న మొన్నటి వరకు యాక్టివ్ గా ఉన్న పూనమ్ ఇప్పుడు సడన్ గా చనిపోవడం ఏంటా అని అంతా షాక్ కు గురవుతున్నారు. పూనమ్‌ను గర్భాశయ క్యాన్సర్‌తో మరణించారని సోషల్ మీడియాలో పోస్ట్ లు వైరల్ అవుతున్నాయి.

# వచ్చే సమ్మర్‌ని సరిగ్గా వాడుకుంటే.. భారీగా సంపాదించొచ్చు

వచ్చేది వేసవి కాలం. మరో నెల రోజుల్లో ఎండ కాలం ప్రారంభం కానుంది. ఈసారి ఎండలు దంచికొట్టనున్నయాని ఇప్పటికే వాతావరణ నిపుణులు చెబుతున్నారు. దీంతో ఈ సీజన్‌ను సరిగ్గా క్యాష్ చేసుకోవాలే కానీ మంచి లాభాలు ఆర్జించవచ్చు. సమ్మర్‌లో బెస్ట్ బిజినెస్‌లో ఐస్‌క్రీమ్ పార్లర్ ఒకటి...వచ్చే సమ్మర్‌ని సరిగ్గా వాడుకుంటే.. భారీగా సంపాదించొచ్చు..వ్యాపారం అనగానే చాలా మంది సంకోచించేది లాభాలు వస్తాయో లేదో అని. కానీ సరైన ప్రణాళిక, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా వ్యాపారం చేస్తే నష్టాలు అనే మాటే ఉండదు. మరీ ముఖ్యంగా సీజనల్ వ్యాపారాలు ప్రారంభిస్తే నష్టాలు తక్కువగా ఉంటాయి. అలాంటి ఓ సీజనల్ వ్యాపారం గురించి ఇప్పుడు తెలుసుకుందాం.వచ్చేది వేసవి కాలం. మరో నెల రోజుల్లో ఎండ కాలం ప్రారంభం కానుంది. ఈసారి ఎండలు దంచికొట్టనున్నయాని ఇప్పటికే వాతావరణ నిపుణులు చెబుతున్నారు. దీంతో ఈ సీజన్‌ను సరిగ్గా క్యాష్ చేసుకోవాలే కానీ మంచి లాభాలు ఆర్జించవచ్చు. సమ్మర్‌లో బెస్ట్ బిజినెస్‌లో ఐస్‌క్రీమ్ పార్లర్ ఒకటి. సమ్మర్‌లో ఐస్‌క్రీమ్ పార్లర్ వ్యాపారాన్ని ప్రారంభిస్తే నష్టాలు తక్కువగా ఉంటాయి. ఇంతకీ ఐస్‌క్రీమ్ పార్లర్‌ను ఏర్పాటు చేయడానికి ఎంత ఖర్చు అవుతుంది.? లాభాలు ఎలా ఉంటాయో ఇప్పుడు తెలుసుకుందాం.ఐస్‌క్రీమ్ పార్లర్లను ఆయా సంస్థలకు చెందిన ఫ్రాంచైజీలను తీసుకోవచ్చు. ఉదాహరణకు అమూల్, జర్సీ వంటి ఫ్రాంచైజ్‌లను తీసుకోవచ్చు. వీటితో పాటు పాల ఫ్రాంచైజీలను కూడా పొందొచ్చు. ఇందుకోసం ఆయా సంస్థలు నిర్ధేశించిన ధరను చెల్లించాల్సి ఉంటుంది. సాధారణంగా రూ. 30 వేల నుంచి రూ. 50 వేల వరకు చెల్లించాల్సి ఉంటుంది. కొన్ని సంస్థలు ఫ్రాంచైజీల్లో భాగంగానే ఫ్రిడ్జిలు సైతం అందిస్తాయి. అలాకాకుండా మీరు సొంతంగా కూడా ఐస్‌క్రీమ్ పార్లర్‌ను ఏర్పాటు



చేసుకోవచ్చు.ఇందులో అన్ని రకాల బ్రాండ్స్‌కు చెందిన ఐస్‌క్రీమ్‌లను అమ్ముకోవచ్చు. ఇక ఐస్‌క్రీమ్ పార్లర్‌ను ఏర్పాటు చేయడానికి 300-400 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండే ఒక గది కావాల్సి ఉంటుంది. కనీసం 5 నుంచి 10 మంది కూర్చునేలా గది ఉండాలి. ఐస్‌క్రీమ్ పార్లర్ వ్యాపారం ప్రారంభించాలంటే.. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నుంచి లైసెన్స్ తీసుకోవాల్సి ఉంటుంది. ఇక లాభాల విషయానికొస్తే ఐస్‌క్రీమ్ పార్లర్ ద్వారా తక్కువలో తక్కువ నెలకు రూ. 30 వేల వరకు ఆదాయం పొందొచ్చు. మరిన్ని బిజినెస్ వార్తల కోసం క్లిక్ చేయండి..

# బడ్జెట్ ప్రభావంతో ఎలక్ట్రిక్ వాహనాల రంగం మరింత బలోపేతం.. 2.5 లక్షల

దేశవ్యాప్తంగా పబ్లిక్ ఛార్జర్ల లభ్యతలో గణనీయమైన వృద్ధి ఉంటుందని రాప్టీ ఎనర్జీ సహ వ్యవస్థాపకుడు, సీఈవో దినేష్ అర్జున్ తెలిపారు. %జు఼% కంపెనీలు తమ వినియోగదారుల నుండి అధిక మార్కెట్ ఆమోదాన్ని పొందుతాయి. పెట్టుబడిదారుల ఆసక్తి కూడా పెరుగుతుంది. బ్యాటరీ నిర్వహణ విభాగంలో ఇతర సాంకేతికతలో లోతైన ఆవిష్కరణలు చేయడానికి వ్యవస్థాపకులను ప్రోత్సహిస్తుంది. బడ్జెట్ ప్రభావంతో ఎలక్ట్రిక్ వాహనాల రంగం మరింత బలోపేతం.. 2.5 లక్షల ఉద్యోగాలుదేశ మధ్యంతర బడ్జెట్ కూడా ఎలక్ట్రిక్ వాహనాలకు సంబంధించి కొన్ని ప్రకటనలు చేసింది కేంద్రం. ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను పెంచడానికి ప్రభుత్వం ఎలక్ట్రిక్ వెహికల్ (%జు఼%) వ్యవస్థలను విస్తరిస్తుంది. అలాగే ప్రజా రవాణా నెట్‌వర్క్ కోసం ఇ-బస్సులను ప్రోత్సహిస్తుంది. ఈ అన్ని నిర్ణయాల కారణంగా %జు఼% రంగంలో ఉద్యోగాల వరద రావచ్చు. మధ్యంతర బడ్జెట్‌లో ఈవీ సెక్టార్ కోసం చేసిన ప్రకటనల వల్ల ఈ రంగంలో ఉద్యోగాలు పెరుగుతాయని స్టాఫింగ్ కంపెనీలు, కంపెనీ అధికారులు తెలిపారు.





# హీరో సుదీప్‌కు సర్‌ప్రైజ్ ఇచ్చిన సచిన్ టెండూల్కర్.. అరుదైన ఫొటో షేర్ చేయడంతో

కిచ్చా సుదీప్ అద్భుతమైన నటుడు అలాగే మంచి క్రికెటర్ కూడా. క్రికెట్‌ను అమితంగా అభిమానించే సుదీప్ చిన్నతనంలో క్రికెటర్ కావాలని కలలు కన్నాడట. అయితే నటుడిగా కెరీర్ ప్రారంభించి సూపర్ స్టార్‌గా ఎదిగాడు. అయినా అతనికి క్రికెట్ పై ఆసక్తి తగ్గలేదు. హీరో సుదీప్‌కు సర్‌ప్రైజ్ ఇచ్చిన సచిన్ టెండూల్కర్.. అరుదైన ఫొటో షేర్ చేయడంతో..కిచ్చా సుదీప్ అద్భుతమైన నటుడు అలాగే మంచి క్రికెటర్ కూడా. క్రికెట్‌ను అమితంగా అభిమానించే సుదీప్ చిన్నతనంలో క్రికెటర్ కావాలని కలలు కన్నాడట. అయితే నటుడిగా కెరీర్ ప్రారంభించి సూపర్ స్టార్‌గా ఎదిగాడు. అయినా అతనికి క్రికెట్ పై ఆసక్తి తగ్గలేదు. %జజూ%, తదితర టోర్నమెంట్ల ద్వారా క్రికెట్ పట్ల తన ప్రేమను చూపించుకుంటున్నాడు. నటుడిగా, సుదీప్‌కు చాలా సినీ పరిశ్రమలలో చాలా మంది స్నేహితులు, సన్నిహితులు ఉన్నారు. క్రికెట్ ఫీల్డ్‌లోనూ కూడా చాలా మంది ఫ్రెండ్స్ ఉన్నారు. వారిలో క్రికెట్ దిగ్గజం మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ కూడా ఒకరు. ఇదిలా ఉంటే హీరో సుదీప్ కు స్వీట్ సర్‌ప్రైజ్ ఇచ్చాడు మాస్టర్ బ్లాస్టర్ సచిన్. వివరాల్లోకి వెళితే.. ఎప్పటిలాగే సుదీప్ తన ఖాళీ సమయంలో సోషల్ మీడియా ద్వారా అభిమానులతో టచ్ లో ఉంటాడు. 'ఆస్క్ కిచ్చా' అనే హ్యాష్‌ట్యాగ్ ద్వారా అభిమానులు అడిగే ప్రశ్నలకు సమాధానాలు ఇస్తున్నారు. తాజాగా ఇదే సంభాషణలో, ఒక అభిమాని సుదీప్, సచిన్ ఇద్దరూ కలిసి ఉన్న పాత చిత్రాన్ని షేర్ చేసి, 'మీరు సచిన్‌ను కలిసినప్పుడు మీకు ఎలా అనిపించింది?' అని అడిగాడు.దీనికి సుదీప్ స్పందిస్తూ.. 'ఈ ఫొటో అద్భుతంగా ఉంది. ఇది చాలా మధురమైన జ్ఞాపకం' అని సమాధానమిచ్చాడు సుదీప్. ఈ ట్వీట్‌పై సచిన్ టెండూల్కర్ కూడా వెంటనే స్పందించాడు 'మిమ్మల్ని కలవడం చాలా ఆనందంగా ఉంది. ఆ రోజు ఎవరో మమ్మల్ని చాలా చక్కగా ఫోటో తీశారు. భగవంతుడు మీకు మంచి ఆరోగ్యంతో పాటు జీవితంలో సంతోషాన్ని ప్రసాదించాలి' అని హిందీలో ట్వీట్ చేశాడు సచిన్. దీనికి 'కిచ్చా (సుదీప్ ముద్దుపేరు)' అనే పదాన్ని ట్యాగ్ చేశాడు. సచిన్ రియాక్షన్‌ని ఊహించని సుదీప్.. 'వావ్ ఇది నేను ఊహించలేదు. మరో అద్భుతమైన జ్ఞాపకానికి ధన్యవాదాలు. మీకు బోలెడంత ప్రేమ, శుభాకాంక్షలు' అని సచిన్‌కి కృతజ్ఞతలు తెలిపారు.ఇవి కూడా చదవండిసుదీప్‌కి చాలా మంది భారతీయ క్రికెటర్లతో సన్నిహిత బంధం ఉంది. సుదీప్‌కి విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మతో పాటు చాలా మంది స్నేహితులు. పాండ్యా సోదరులు, యజువేంద్ర చాహల్‌తో పాటు పలువురు క్రికెటర్లు సుదీప్ ఇంటికి వెళ్లి పార్టీ చేసుకున్న సందర్భాలు ఉన్నాయి. సుదీప్‌తో చాలా మంది విదేశీ క్రికెటర్లు కూడా ఎంతో సన్నిహితంగా ఉంటారు.. కొంతమంది క్రికెటర్లు తమ బ్యాట్‌లను సుదీప్‌కు బహుమతిగా కూడా ఇచ్చారు.



# మరీ ఇంత బద్ధకమా? వైజాగ్ మ్యాచ్‌లో రోహిత్ శర్మ ఔట్‌వ్వడంపై మాజీ కెప్టెన్ విసుర్లు

విశాఖపట్నం వేదికగా భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్ తొలి రోజు ఆట ముగిసింది. తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియా ఆట ముగిసే సమయానికి 6 వికెట్లు కోల్పోయి 336 పరుగులు చేసింది. జట్టు తరఫున అజేయంగా 179 పరుగులు చేసిన యశస్వి జైస్వాల్ మినహా మిగతా ఆటగాళ్లు పేలవ ప్రదర్శన చేశారు. వైజాగ్ మ్యాచ్‌లో రోహిత్ శర్మ ఔట్‌వ్వడంపై మాజీ కెప్టెన్ విసుర్లువిశాఖపట్నం వేదికగా భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్ తొలి రోజు ఆట ముగిసింది. తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియా ఆట ముగిసే సమయానికి 6 వికెట్లు కోల్పోయి 336 పరుగులు చేసింది. జట్టు తరఫున అజేయంగా 179 పరుగులు చేసిన యశస్వి జైస్వాల్ మినహా మిగతా ఆటగాళ్లు పేలవ ప్రదర్శన చేశారు. ముఖ్యంగా జట్టు కెప్టెన్‌గా పరుగుల కోసం ఇబ్బంది పడుతున్న రోహిత్ శర్మ బ్యాటింగ్ కూడా ఇందుకు మినహాయింపు కాదు. టెస్టులో వరుసగా విఫలమవుతోన్న కెప్టెన్ రోహిత్ శర్మ.. వైజాగ్ టెస్టులో కూడా స్వల్ప స్కోరుకే పెవిలియన్ చేరుకున్నాడు. ఓపెనర్ గా బరిలోకి దిగిన రోహిత్ కేవలం 14 పరుగులు చేసి తొలి టెస్టు మ్యాచ్ ఆడుతున్న యువ స్పిన్నర్ షోయబ్ బషీర్ చేతిలో బలి అయ్యాడు. బషీర్ వేసిన ఓ మోస్తరు బంతికి లెగ్ స్లిప్ వద్ద నిలబడిన అలీ పోప్‌కి క్యాచ్ ఇచ్చి రోహిత్ పెవిలియన్ చేరుకున్నాడు. ప్రస్తుతం రోహిత్ పేలవమైన ఫామ్‌పై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. తాజాగా ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ కెవిన్ పీటర్సన్.. రోహిత్ సోమరిపోతని కామెంట్స్ చేశాడు.తొలి టెస్టులో భారత్ ఓడిపోవడంతో కెప్టెన్ రోహిత్ శర్మపై చాలా బాధ్యత పెరిగింది. అందుకు తగ్గట్టుగానే రెండో మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు దిగిన రోహిత్ ఓపికగా ఆడాడు. తద్వారా ఔటయ్యే ముందు 41 బంతులు ఎదుర్కొన్న రోహిత్.. షోయబ్ బషీర్ వేసిన ఓ సాధారణ బంతికి వికెట్ కోల్పోయాడు. రోహిత్ ఔట్ గురించి ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ కెవిన్ పీటర్సన్ మాట్లాడుతూ, "రోహిత్ మొదటి ఇన్నింగ్స్‌లో చాలా ఆలోచనాత్మకంగా బ్యాటింగ్ చేశాడు. అయితే ఈ సమయంలో రోహిత్ లెగ్ స్లిప్ లో షాట్‌లో ఆడాల్సిన అవసరం లేదు. షోయబ్ బషీర్ పై రోహిత్ ఆడిన షాట్ చాలా 'లేజీ షాట్' అని పీటర్సన్ విమర్శించాడు.ఇవి కూడా చదవండివీసా వివాదం కారణంగా గతంలో షోయబ్ బషీర్ భారత్ రాలేకపోయాడు. దాంతో అతను తొలి టెస్టు మ్యాచ్ ఆడలేకపోయాడు. కానీ రెండో టెస్టుకు ముందు జట్టులోకి వచ్చిన బషీర్ తన టెస్టు కెరీర్‌లో తొలి వికెట్‌గా టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ వికెట్ తీసుకున్నాడు.గిల్ కూడా ఫ్లాప్‌రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో రోహిత్ శర్మతో పాటు శుభ్‌మన్ గిల్ కూడా స్వల్ప పరుగులకే వెనుదిరిగాడు. ఆరంభం నుంచి మంచి ఫామ్‌లో కనిపించిన గిల్.. వెటరన్ ఫాస్ట్ బౌలర్ జేమ్స్ అండర్సన్ చేతిలో బలి అయ్యాడు. ఈ మ్యాచ్‌లో గిల్ 46 బంతుల్లో 34 పరుగులు మాత్రమే చేయగలిగాడు. గత కొన్ని ఇన్నింగ్స్‌లుగా శుభ్‌మన్ గిల్ పేలవ ఫామ్ కొనసాగుతోంది. టెస్టుల్లో 3వ నంబర్‌తో బ్యాటింగ్ ప్రారంభించినప్పటి నుంచి గిల్ నిలకడగా పరుగులు చేయడంలో ఇబ్బంది పడుతున్నాడు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038